సూర్య 18వ వసంతంలోకి...

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
visit us @ http://epaper.suryaa.com
సంపుటి 18 | సంచిక 152
సోమవారం | 24 మార్చి 2025 | విజయవాడ
| పేజీలు 8+8 | వెల: రూ. 6.50
Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...
APPSC,TSPSC
పోటీపరీక్షల గైడెన్స్
నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్
కరెంట్ అఫైర్స్
నమూనా ప్రశ్నాపత్రాలు
విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్
www.suryaepaper.com చూడండి.

అనుగ్రహం
శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయణం - హేమంత ఋతువు, ఫాల్గుణమాసం బహుళ. దశమి రా.12.34, ఉత్తరాషాఢ రా.12.24, వర్జ్యం ఉ.8.07 నుంచి 9.45 వరకు
రాహుకాలం ఉ.7.30 నుంచి 9.00 వరకు దుర్ముహూర్తం మ.12.35 నుంచి 1.22 వరకు తిరిగి మ. 2.55 నుంచి 3.42 వరకు

## లెక్స్ ఫ్రిడ్ మ్యాన్ పోడ్ కాస్ట్
# ఇక 10 భాషలలో

● గుజరాతీ, తెలుగు, పంజాబీ, బెంగాలీ, కన్నడ, మరాఠీ, అస్సామీ, ఒడియా, తమిళం, మలయాళంలలో ● రెండవ పోడ్ కాస్ట్‌లో ప్రధాని మోడీ ఆసక్తికర సంభాషణలు ● అనువాదాలను పోస్టు చేసిన పబ్లిక్ బ్రాడ్ కాస్టర్ దూరదర్శన్ ● ప్రపంచ శాంతితో సహా పలు అంశాలపై ఆసక్తికర సమాధానాలు ● తన గత జీవితం, రాజకీయాలు, ప్రస్తుత పాలనపైనా చర్చ ● అంతర్జాతీయ ఘటనలు, యుద్ధాలు, ట్రంప్ నిర్ణయాలపైనా జవాబులు

ఆదివారం విడుదలైన లెక్స్ ఫ్రిడ్ మ్యాన్ పోడ్ కాస్ట్‌లో ప్రధాని నరేంద్ర మోడీ కనిపించారు. దాదాపు మూడు గంటలపాటు జరిగిన సం భాషణలో ప్రధాని మోదీ తన బాల్యం, వ్యక్తిగత క్రమశిక్షణ, దౌత్యం, నాయకత్వం మరియు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరియు రష్యా కౌంటర్ వ్లాదిమిర్ పుతిన్ తో సహా ప్రపంచ నాయకులతో తన సంబంధాల గురించి మాట్లాడారు. మోడీతో కలిసి లెక్స్ ఫ్రిడ్ మాన్ పాడ్ కాస్ట్ లో జెరోధా సహ వ్యవస్థాపకుడు నిఖిల్ కామత్ తో చర్చించారు. ఆదివారం నాటి లెక్స్ పాడ్ క్యాస్ట్ రెండవ పోడ్ కాస్ట్ గురించి మరిన్ని వివరాలలోకి వెళితే అమెరికన్ పరిశోధకుడు మరియు పోడ్ కాస్టర్ లెక్స్ ఫ్రిడ్ మాన్ తో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పాడ్ క్యాస్ట్ ఎపిసోడ్ ఇప్పుడు 10 కంటే ఎక్కువ భాషలలో అందుబాటులో ఉందని, దానిని వినమని ప్రజలను ప్రోత్సహిస్తూ ప్రధాని ఆదివారం అన్నారు. ఇటీవలి పాడ్ క్యాస్ట్ ఇప్పుడు బహుళ భాషల్లో అందుబాటులో ఉంది! ఇది సంభాషణను విస్తృతత ప్రేక్షకులకు అందుబాటు లోకి తీసుకురావడానికి ఉద్దేశించబడింది.


6 లో


## మైనారిటీలను చెడుగా చూపాలని బీజేపీ వ్యూహం
వక్ఫ్ బిల్లుపై కాంగ్రెస్ నేత
● వక్ఫ్ బిల్లుతో వారి రాజ్యాంగంపై దాడి
● కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేష్ కీలక వ్యాఖ్యలు


వివరాలు-6లో

## అమరావతి వేదికగా చంద్రబాబు
# తాజా నిర్ణయం

● ఉగాది నుంచి పీ-4 కార్యక్రమం
● 40 లక్షల కుటుంబాలకు అండగా నిలిచేలా కార్యక్రమం రూపకల్పన

ఏపీ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. రాజధాని అమరావతి పనులు తిరిగి ప్రారంభించే లా ఇప్పటికే కార్యాచరణ సిద్ధం అవుతోంది. అమరావతి పనుల రీ లాంఛ్ కోసం ప్రధాని మోదీని ఆహ్వానించాలని ఏపీ ప్రభుత్వం భావిస్తోంది. ఇదే సమయంలో చంద్రబాబు ప్రతిష్ఠాత్మకంగా భావిస్తున్న పీ4 కార్యక్రమం పైన తాజాగా నిర్ణయం తీసుకున్నారు. ఉగాది రోజున ఈ కార్యక్రమం ప్రారంభించేందుకు నిర్ణయించారు. ఈ కార్యక్రమం వెనుక చంద్రబాబు భారీ లక్ష్యాన్ని నిర్దేశించారు. భారీగా ఈ కార్యక్రమ నిర్వహణకు ఏర్పాట్లు చేస్తున్నారు. పీ4 కార్యక్రమం ఆరంభం ముఖ్యమంత్రి చంద్రబాబు పీ4 కార్యక్రమాన్ని ప్రతిష్ఠాత్మకంగా భావిస్తున్నారు.



2 లో

## లద్దాఖ్‌లో చైనా కౌంటీలు.. సరిహద్దు వివాదంలో కొత్త మలుపు


6 లో

● ఇటీవలే లద్దాఖ్‌లో ఇరు దేశాలు సైన్యాన్ని ఉప సంహరణలు ● ఉద్రిక్తతలు తొలగిపోతున్న పసమయంలో కొత్త కుట్రలు ● తాజా పరిస్థితులపై భారత్ ఆగ్రహం!

# బీసీలను ఏకం చేస్తాం

● బీసీ రాజకీయ నాయకుల్లో చైతన్యం రావాలి ● మండలిలో బీసీల సమస్యల గురించి తాను మాట్లాడుతుంటే బీసీ ఎమ్మెల్సీలు వెళ్లిపోయారు ● బీసీలను మోసం చేస్తే బీసీ నేతలను సైతం ప్రశ్నించాలి ● బీసీల సమస్యలను పట్టించుకునే పత్రికలను ఆస్వాదించాలి ● ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న




## రుషికొండ బీచ్‌కు 'బ్లూఫ్లాగ్' ధ్రువీకరణ పునరుద్ధరణపై హర్షం

● రుషికొండ బీచ్‌కు పూర్వ వైభవం తీసుకొచ్చి బ్లూ ఫ్లాగ్ హోదా వచ్చేలా చర్యలు తీసుకున్న మంత్రి ● 'బ్లూఫ్లాగ్' పునరుద్ధరణపై మాట ఇచ్చి నిలబెట్టుకున్నామన్న మంత్రి దుర్గేష్ ● 'బ్లూఫ్లాగ్' పునరుద్ధరణ కోసం కృషి చేసిన అధికారులకు అభినందనలు ● ప్రోత్సహించిన సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌లకు ధన్యవాదాలు

విశాఖలోని రుషికొండ బీచ్ కు బ్లూఫ్లాగ్ పునరుద్ధరణపై రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ సంతోషం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. రుషికొండ బీచ్ కు బ్లూఫ్లాగ్ గుర్తింపు పునరుద్ధరణపై అసెంబ్లీలో ఇచ్చిన మాట నిలబెట్టుకున్నామని ప్రకటనలో పేర్కొన్నారు.


2 లో

## నేటి నుంచి పార్లమెంట్‌లో
# అరకు కాఫీ స్టాళ్లు


6 లో

### ఇప్పటికే 2 కాఫీ స్టాళ్ల ఏర్పాటుకు స్పీకర్ ఓం బిర్లా అనుమతి

పార్లమెంట్ ప్రాంగణంలో 2 కాఫీ స్టాళ్ల ఏర్పాటుకు స్పీకర్ ఓం బిర్లా అనుమతి ఇచ్చారు. అరకు కాఫీకి విస్తృత ప్రచారం కల్పించేందుకు ఆయన అవకాశం కల్పించారు. సంగం 1,2 కోర్టు యార్డ్ వద్ద స్టాళ్ల ఏర్పాటుకు స్పీకర్ అనుమతించారు. ఆయన ఆదేశాలతో రెండు స్టాళ్లను ఏర్పాటు చేసుకోవాలని లోక్‌సభ భవనాల డైరెక్టర్ కుల్ మోహన్ సింగ్ అరోరా ఉత్తర్వులు జారీ చేశారు.

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## సన్ రైజర్స్
# సూపర్ విక్టరీ

● ఉప్పల్ స్టేడియంలో బౌండరీల వర్షం ● రాజస్థాన్ పై 44 పరుగుల తేడాతో గెలిచిన సన్ రైజర్స్ ● సన్ రైజర్స్ తరపున తొలిసారిగా ఆడుతున్న ఇషాన్ కిషన్ ● 47 బంతుల్లో 106 నాటౌట్ ● 20 ఓవర్లలో 6 వికెట్లకు 286 పరుగులు చేసిన సన్ రైజర్స్ ● గతేడాది 287/3 స్కోరు చేసిన సన్ రైజర్స్ ● ఐపీఎల్‌లో అత్యధిక స్కోరు రికార్డు నమోదు చేసిన ఎస్ఆర్ హెచ్ ● నేడు రెండు పరుగుల తేడాతో ఆల్ టైమ్ రికార్డు మిస్



ఐపీఎల్ సీజన్లు మారినా, సన్ రైజర్స్ హైదరాబాద్ దూకుడులో మార్పే లేదు. ఎస్ఆర్ హెచ్ బ్యాటర్లు గత సీజన్ లో బౌలర్లను ఎలా చీల్చిచెండాడారో, ఈ సీజన్ లోనూ అదే విధంగా ఆడుతున్నారు.

## హౌతీలపై అమెరికా
# భారీ దాడులు


6 లో


### మరో యుద్ధం వచ్చినట్లేనా.?

అమెరికా, దాని మిత్ర దేశాలకు చెందిన నౌకలపై దాడులు చేస్తున్న హౌతీ తిరుగుబాటు దారులపై కొన్ని రోజులుగా దాడులు చేస్తున్న అమెరికా తాజాగా.. యెమెన్లోని హెుడైదా నగరంలోని విమానాశ్రయంపై దాడులు చేసింది. యెమెన్ ఉత్తర ప్రావిన్స్ సాదాలోని సహార్, కితాఫ్ ప్రాంతలపై అమెకన్ దళాలు బాంబు దాడులు నిర్వహించాయి. సెంట్రల్ ప్రావిన్స్ మారిబ్పై.. ఐదు సార్లు వైమానికి దాడులు చేశాయి.

## 27న విజయవాడలో రాష్ట్రస్థాయిలో
# ప్రభుత్వం ఇఫ్తార్

● రాష్ట్రంలో జిల్లాల కేంద్రాల్లో ఇఫ్తార్ ఏర్పాట్లు
● ఇఫ్తార్ ఏర్పాట్ల కోసం రూ. 1.50 కోట్లు విడుదల

పవిత్ర రంజాన్ మాసంలో రాష్ట్రవ్యాప్తంగా జిల్లాల స్థాయిలో ఇఫ్తార్ ఏర్పాట్లు చేయడానికి ప్రభుత్వం నిర్ణయించింది. ఇందుకోసం రూ.1.50 కోట్లు నిధులను విడుదల చేసింది. ఈ మేరకు మైనారిటీ మంత్రిత్వ శాఖ కార్యదర్శి కే హర్షవర్ధన్ ఉత్తరులు జారీ చేశారు.ముస్లిం మైనార్టీల కు అత్యంత భక్తిశ్రద్ధలతో కూడిన రంజాన్ మాసంలో సాయంకాలం ఉపవాస దీక్ష విరమణ కార్యక్రమంలో భాగంగా ఈనెల 27వ తేదీన రాష్ట్ర స్థాయి ప్రభుత్వ ఇఫ్తార్ కార్యక్రమాన్ని విజయవాడలో ఎంజీ రోడ్డులో ఏ ప్లస్ కన్వెన్షన్ సెంటర్లో నిర్వహించేందుకు నిర్ణయించారు. రాష్ట్రంలోని ఆయా జిల్లాల కలెక్టర్లు రానున్న 4, 5 రోజులలో జిల్లా స్థాయి ఇఫ్తార్ కార్యక్రమాన్ని వారికి అనువైన రోజున నిర్వహిస్తారు. ఇఫ్తార్ ను జిల్లాస్థాయిలో ఆయా జిల్లాల కలెక్టర్లు ప్రణాళికాబద్ధంగా పకడ్బందీగా నిర్వహించాలని మైనార్టీ మంత్రిత్వ శాఖ కార్యదర్శి కే. హర్షవర్ధన్ ఉత్తర్వులు జారీ చేశారు



2 లో



● జగన్ మళ్లీ సీఎం అవుతానని కలలు కంటున్నారన్న వీర్రాజు ● వైసీపీకి 20 శాతం ఓట్లు కూడా రాకుండా చూస్తామని వ్యాఖ్య ● కేసీఆర్ రాత్రిపూట నిద్రపోవడం లేదన్న వీర్రాజు

# జగన్, కేసీఆర్‌లపై సోము వీర్రాజు విమర్శలు

వైసీపీ అధినేత జగన్ పై బీజేపీ ఎమ్మెల్సీ సోము వీర్రాజు తీవ్ర విమర్శలు గుప్పించారు. మళ్లీ ముఖ్యమంత్రి అవుతానని జగన్ కలలు కంటున్నారని... వచ్చే ఎన్నికల్లో వైసీపీకి 20 శాతం ఓట్లు కూడా రాకుండా చూస్తామని చెప్పారు. ప్రతిపక్ష హోదా ఇస్తేనే అసెంబ్లీకి వెళతానని జగన్ చెబుతుండటం విడ్డూరంగా ఉందని అన్నారు. 2014లో జగన్ కు ప్రతిపక్ష నేత హోదా ఇచ్చినప్పటికీ అసెంబ్లీకి వెళ్లలేదని సోము వీర్రాజు గుర్తు చేశారు. ఇప్పుడు ప్రతిపక్ష హోదా ఇస్తే సభకు వస్తానని అంటున్నారని... జగన్ ది రెండు నాల్కల ధోరణి అని విమర్శించారు. వైసీపీని ఖాళీ చేయించడమే కూటమి లక్ష్యమని చెప్పారు. ఇదే సమయంలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పై కూడా వీర్రాజు విమర్శలు గుప్పించారు. కేసీఆర్ తన కుమార్తె కవిత, కుమారుడు కేటీఆర్, అల్లుడు హరీశ్ రావు గురించి ఆలోచిస్తున్నారని... ఆయన రాత్రపూట నిద్రపోవడం లేదని అన్నారు. తెలంగాణ ప్రజలకు కల్లిబొల్లి మాటలు చెప్పి పదేళ్ల పాటు రాష్ట్రాన్ని పాలించారని విమర్శించారు.

# అమరావతి వేదికగా చంద్రబాబు తాజా నిర్ణయం

● ఉగాది నుంచి పీ-4 కార్యక్రమం ● 40 లక్షల కుటుంబాలకు అండగా నిలిచేలా కార్యక్రమ రూపకల్పన




ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఏపీ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. రాజధాని అమరావతి పనులు తిరిగి ప్రారంభించే లా ఇప్పటికే కార్యాచరణ సిద్ధం అవుతోంది. అమరావతి పనుల రీ లాంచ్ కోసం ప్రధాని మోదీని ఆహ్వానించాలని ఏపీ ప్రభుత్వం భావిస్తోంది. ఇదే సమయంలో చంద్రబాబు ప్రతిష్ఠాత్మకంగా భావిస్తున్న పీ4 కార్యక్రమం పైన తాజాగా నిర్ణయం తీసుకున్నారు. ఉగాది రోజున ఈ కార్యక్రమం ప్రారంభించేందుకు నిర్ణయించారు. ఈ కార్యక్రమం వెనుక చంద్రబాబు భారీ లక్ష్యాన్ని నిర్దేశించారు. భారీగా ఈ కార్యక్రమ నిర్వహణకు ఏర్పాట్లు చేస్తున్నారు. పీ4 కార్యక్రమం ఆరంభం ముఖ్యమంత్రి చంద్రబాబు పీ4 కార్యక్రమాన్ని ప్రతిష్ఠాత్మకంగా భావిస్తున్నారు. ఈ కార్యక్రమం ప్రారంభానికి అమరావతి వేదికగా నిలవనుంది. ఉగాది ముహూర్తంగా నిర్ణయించారు. ప్రభుత్వం, ప్రైవేట్, ప్రజల భాగస్వామ్యంతో పేదరికాన్ని నిర్మూలించడమే లక్ష్యంగా చంద్రబాబు ఈ విధానం అమలుకు శ్రీకారం చుట్టనున్నారు. ఉగాది నాడు వెలగపూడి సచివాలయం వెనుక భాగంలో భారీ సభ ద్వారా ఈ కార్యక్రమం ప్రారంభానికి ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈ కార్యక్రమం కోసం రాష్ట్రం లోని ప్రతీ నియోజకవర్గం నుంచి 50 మంది పేదలను ఆహ్వానిస్తున్నారు. దాదాపు వెయ్యి మంది సమక్షంలో ఈ కార్యక్రమం నిర్వహించనున్నారు. అన్ని నియోజకవర్గాల నుంచి పీ4 కార్యక్రమం రూపకల్పనలో చంద్రబాబు సుదీర్ఘ కసరత్తు చేసారు. విధి విధానాలు ఖరారు అయ్యాయి. అట్టడుగున ఉన్న పేదల సాధికారతకు ప్రభుత్వం పీ4 కార్యక్రమాన్ని రూపొందిం చింది. సమాజంలో ఉన్నత స్థితిలో ఉన్న 10 శాతం మంది, అట్టడుగున ఉన్న 20 శాతం మంది పేదలను దత్తత తీసుకోవడం తో పాటుగా వారికి అండగా ఉంటూ పేదరిక నిర్మూలన దిశగా అడుగులు వేయటమే ఈ కార్యక్రమ అసలు లక్ష్యం. రాష్ట్ర వ్యాప్తంగా 40 లక్షల కుటుంబాలకు అండగా నిలిచేలా ఈ కార్యక్రమ రూపకల్పన చేస్తున్నారు.

ఇప్పటికే ఈ పీ4 పాలసీ పైన ప్రజల నుంచి ప్రభుత్వం సూచనలు - సలహాలు స్వీకరిస్తోంది. ప్రభుత్వం ఏర్పాట్లు ప్రజలు తమ అభిప్రాయాలు తెలిపేలా 11 ప్రశ్నలు ఇచ్చి వారి నుంచి సూచనలు స్వీకరిస్తోంది. పూర్తి చేసిన వారికి వారి పేర్లతో పావర్టీ - పీ4 పేరుతో ప్రశంసా పత్రం అందిస్తోంది. ఇక, ఈ కార్యక్రమం ప్రతిష్ఠాత్మకం గా నిర్వహించేలా ప్రభుత్వం పెద్ద ఎత్తున కార్యాచరణ సిద్ధం చేస్తోంది. ఉగాది రోజున అమరావతి వేదికగా ప్రారంభించే ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యాప్తంగా ప్రతీ నియోజకవర్గంలోని వారికి అవకాశం కల్పిస్తున్నారు.

# నార్నే రంగారావు జ్ఞాపకార్థం అన్న క్యాంటీన్ కు రూ.1 కోటి విరాళం




హైదరాబాద్‌లో సీఎం చంద్రబాబు నాయుడుకు చెక్కును అందించిన రంగారావు కుటుంబ సభ్యులు

ప్రముఖ పారిశ్రామిక వేత్త, ఆంధ్రప్రదేశ్ రియల్ ఎస్టేట్ డెవలపర్స్ ఫౌండర్, చైర్మన్ నార్నే రంగారావు గారి జ్ఞాపకార్థం... ఆయన సతీమణి డాక్టర్ శాంతారావు నార్నే అన్న క్యాంటీన్‌కు రూ.1,00,01,016 విరాళంగా అందజేశారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టాక అన్న క్యాంటీన్ తిరిగి ప్రారంభించిన సమయంలో శ్రీమతి నారా భువనేశ్వరి గారు రూ. 1 కోటి విరాళంగా ఇచ్చి తనకు స్ఫూర్తి నింపారని డాక్టర్ శాంతారావు గారు అన్నారు. అనారోగ్యం కారణంగా చనిపోవడానికి ఒకరోజు ముందు రూ. 1 కోటి విరాళం అందించే విషయాన్ని నార్నే రంగారావు గారు... డాక్టర్ శాంతారావు గారికి గుర్తుచేశారు. దీంతో ఆయన మరణానంతరం తన కుమార్తె, నార్నె ఎస్టేట్స్ డైరెక్టర్ అడుసుమిల్లి దీప, వైట్ ఫీల్డ్ బయో ఎండీ అడుసుమిల్లి నరేష్ కుమార్‌తో కలిసి వచ్చి శాంతారావు గారు ఈ విరాళాన్ని సీఈవో నార్నె గోకుల్ తోడ్పాటుతో రాష్ట్ర ప్రభుత్వానికి అందజేశారు. పేదలకు రూ. 5 లకే అన్నం పెట్టాలనే ఆలోచనకు... ఇలాంటి వారి మంచి మనసు ఎంతో దోహదం చేస్తుంది. ఎంతో నిజాయితీగా, ఆదర్శంగా జీవితాన్ని గడిపిన నార్నే రంగారావు గారు కాలం చేయడానికి ఒక రోజు ముందు కూడా అన్న క్యాంటీన్ విరాళం గురించి భార్యకు గుర్తు చేయడం వారి గొప్ప మనసుకు నిదర్శనం. రియల్ ఎస్టేట్ రంగంలో ఆయన చేసిన సేవలు స్మరించుకుంటూ.... అన్న క్యాంటీన్ కు విరాళం ఇచ్చిన వారి కుటుంబ సభ్యులకు నా ధన్యవాదాలు, అభినందనలు తెలువుతున్నాను అంటూ సీఎం చంద్రబాబు నాయుడు ఎక్స్ లో పోస్ట్ చేశారు.

# రుషికొండ బీచ్‌కు 'బ్లూఫ్లాగ్' ధ్రువీకరణ పునరుద్ధరణపై హర్షం

● రుషికొండ బీచ్ కు పూర్వ వైభవం తీసుకొచ్చి బ్లూ ఫ్లాగ్ హోదా వచ్చేలా చర్యలు తీసుకున్న మంత్రి ● 'బ్లూఫ్లాగ్' పునరుద్ధరణపై మాట ఇచ్చి నిలబెట్టుకున్నామన్న మంత్రి దుర్గేష్ ● 'బ్లూఫ్లాగ్' పునరుద్ధరణ కోసం కృషి చేసిన అధికారులకు అభినందనలు ● ప్రోత్సహించిన సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌లకు ధన్యవాదాలు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : విశాఖలోని రుషికొండ బీచ్ కు బ్లూఫ్లాగ్ వునరుద్ధరణపై రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ సంతోషం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. రుషికొండ బీచ్ కు బ్లూఫ్లాగ్ గుర్తింపు వునరుద్ధరణపై అసెంబ్లీలో ఇచ్చిన మాట నిలబెట్టుకున్నామని ప్రకటనలో పేర్కొన్నారు. బ్లూఫ్లాగ్ వునరుద్ధరణ కోసం పర్యాటక శాఖ అధికారుల కృషిని, విశాఖ కలెక్టర్ హరేంద్రీ ప్రసాద్ చొరవను, జీవీఎంసీ, వీఎంఆర్డీఏ, పోలీస్, అటవీ శాఖల అధికారులను మంత్రి దుర్గేష్ అభినందించారు. బ్లూఫ్లాగ్ సర్టిఫికెట్ వునరుద్ధరణకు ప్రోత్సహించిన సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. భారతదేశంలో బ్లూఫ్లాగ్ గుర్తింపు పొందిన మొదటి ఎనిమిది బీచ్‌లలో రుషికొండ ఒకటని తెలిపిన మంత్రి దుర్గేష్ నిరంతరం రుషికొండ బీచ్ లో భద్రతా ప్రణాళిక, పర్యావరణం, ట్రాఫిక్, నీటిశుద్ధి, వ్యర్థాల నిర్వహణ సక్రమంగా చేపట్టేలా అధికారులకు ఆదేశాలు జారీ చేసామన్నారు. రాష్ట్రంలో మరిన్ని బీచ్ లకు బ్లూఫ్లాగ్ సర్టిఫికేట్ కోసం ఇప్పటికే ప్రతిపాదనలు పంపామని వెల్లడించారు. మరి కొన్ని బీచ్ లకు బ్లూఫ్లాగ్ సర్టిఫికెట్ వస్తే ఆయా బీచ్ లకు ప్రత్యేక నిధులు వచ్చి మరింత అభివృద్ధి చెందుతాయని తెలిపారు. ఇప్పటికే రుషికొండ బీచ్ పై విధించిన తాత్కాలిక ఉపసంహరణ ఆదేశాలు ఎత్తివేస్తున్నట్లు బ్లూఫాగ్ ఇండియా అధికారులు ప్రకటించి విశాఖపట్నం కలెక్టర్ కు సబంధిత ధ్రువీకరణ పత్రం అందజేశారు. మళ్లీ రుషికొండ బీచ్ కు బ్లూఫాగ్ హోదాను డెన్మార్క్ కు చెందిన ఫౌండేషన్ ఫర్ ఎన్విరాన్‌మెంట్ ఎడ్యుకేషన్ సంస్థ ప్రకటించింది. బ్లూ ఫ్లాగ్ సర్టిఫికేషన్ పొందిన రుషికొండ బీచ్ లో మళ్లీ నీలి రంగు జెండా రెపరెపలాడుతోంది. యుద్ధప్రాతిపదిక పర్యాటక శాఖాధికారులకు దిశానిర్దేశం చేస్తూ అనతి కాలంలోనే బ్లూఫ్లాగ్ వునరుద్ధరణకు చర్యలు తీసుకున్న మంత్రి దుర్గేష్ ను రాష్ట్ర ప్రజలు, పర్యాటకులు, ప్రత్యేకించి విశాఖ వాసులు అభినందిస్తున్నారు.

# 27న విజయవాడలో రాష్ట్రస్థాయిలో ప్రభుత్వం ఇఫ్తార్

● రాష్ట్రంలో జిల్లాల కేంద్రాల్లో ఇఫ్తార్ ఏర్పాట్లు ● ఇఫ్తార్ ఏర్పాట్ల కోసం రూ. 1.50 కోట్లు విడుదల

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : పవిత్ర రంజాన్ మాసంలో రాష్ట్రవ్యాప్తంగా జిల్లాల స్థాయిలో ఇఫ్తార్ ఏర్పాట్లు చేయడానికి ప్రభుత్వం నిర్ణయించింది. ఇందుకోసం రూ.1.50 కోట్లు నిధులను విడుదల చేసింది. ఈ మేరకు మైనారిటీ మంత్రిత్వ శాఖ కార్యదర్శి కే హర్షవర్ధన్ ఉత్తరులు జారీ చేశారు.ముస్లిం మైనార్టీల కు అత్యంత భక్తిశ్రద్ధలతో కూడిన రంజాన్ మాసంలో సాయంకాలం ఉపవాస దీక్ష విరమణ కార్యక్రమంలో భాగంగా ఈనెల 27వ తేదీన రాష్ట్ర స్థాయి ప్రభుత్వ ఇఫ్తార్ కార్యక్రమాన్ని విజయవాడలో ఎంజీ రోడ్డులో ఏ ప్లస్ కన్వెన్షన్ సెంటర్లో నిర్వహించేందుకు నిర్ణయించారు. రాష్ట్రంలోని ఆయా జిల్లాల కలెక్టర్లు రానున్న 4, 5 రోజులలో జిల్లా స్థాయి ఇఫ్తార్ కార్యక్రమాన్ని వారికి అనువైన రోజున నిర్వహిస్తారు. ఇఫ్తార్ ను జిల్లాస్థాయిలో ఆయా జిల్లాల కలెక్టర్లు ప్రణాళికాబద్ధంగా పకడ్బందీగా నిర్వహించాలని మైనార్టీ మంత్రిత్వ శాఖ కార్యదర్శి కే. హర్షవర్ధన్ ఉత్తర్వులు జారీ చేశారు.

**రాష్ట్రస్థాయి ఇఫ్తార్ కు రూ.75 లక్షలు**

విజయవాడ ఎంజీ రోడ్డు ఏ ప్లస్ కన్వెన్షన్ సెంటర్లోసెంటర్ లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన ఏర్పాటు చేయబోయే రాష్ట్రస్థాయి ఇఫ్తార్ కార్యక్రమానికి రూ. 75 లక్షలు మొత్తాన్ని ప్రభుత్వం కేటాయించింది. ప్రభుత్వం విడుదల చేసిన మొత్తంలో మిగతా రూ. 75 లక్షలు మొత్తాన్ని జిల్లాల వారీగా కేటాయించి ఆయా జిల్లాల కలెక్టర్ల నేతృత్వంలో జిల్లాస్థాయిలో ఇఫ్తార్ కార్యక్రమాన్ని నిర్వహించేందుకు కార్యాచరణ రూపొందించారు. జిల్లాలలో ముస్లిం మైనారిటీల జనాభా ప్రాతిపదికన ఇఫ్తార్ కోసం నిధుల కేటాయింపు జరిగింది. శ్రీకాకుళంకు రూ. 1.50 లక్షలు, విజయనగరం కు రూ. 1.50 లక్షలు, మన్యం కు రూ. 1 లక్ష, అల్లూరి సీతారామరాజు జిల్లాకు రూ. 1 లక్ష, విశాఖపట్నంకు రూ.3 లక్షలు, అనకాపల్లి కి రూ.2 లక్షలు, కాకినాడకు రూ.3 లక్షలు, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమకు రూ.3 లక్షలు, తూర్పుగోదావరి కి రూ.3 లక్షలు, పశ్చిమగోదావరి కి రూ.3 లక్షలు, ఏలూరుకురూ.3 లక్షలు, కృష్ణా కు రూ.3 లక్షలు, గుంటూరుకు రూ.4 లక్షలు, బాపట్ల కు రూ.3 లక్షలు, పల్నాడుకు రూ.3 లక్షలు,ప్రకాశం కురూ.3 లక్షలు, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరుకు రూ.5లక్షలు, కర్నూల్ కు రూ.4 లక్షలు, నంద్యాల కు రూ.5 లక్షలు, అనంతపురంకు రూ.3. 50 లక్షలు, శ్రీ సత్య సాయిజిల్లాకు రూ.3 లక్షలు, వైఎస్ఆర్ కడపకురూ.3.50 లక్షలు, అన్నమయ్య జిల్లాకు రూ.4లక్షలు, చిత్తూరు కు రూ.3 లక్షలు, శ్రీ బాలాజీ జిల్లా కు రూ.3 లక్షలు ప్రకారం జిల్లా స్థాయి ఇఫ్తార్ నిర్వహణకు నిధులు కేటాయిస్తూ ఆయా జిల్లాల కలెక్టర్లకు నిర్వహణ బాధ్యతలను ప్రభుత్వం అప్పజెప్పడం జరిగింది.

# జగన్ మౌనానికి అర్థం మోడీకి మద్దతు ఇవ్వడమేనా?: షర్మిల

● డీలిమిటేషన్ పై జగన్ మౌనంగా ఉన్నారని షర్మిల మండిపాటు ● పరోక్షంగా జగన్ డీలిమిటేషన్‌కు మద్దతు ఇస్తున్నట్టేనని వ్యాఖ్య ● డీలిమిటేషన్‌పై చంద్రబాబు, పవన్ కల్యాణ్ మాట్లాడాలని డిమాండ్



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : తన అన్న, వైసీపీ అధినేత జగన్ పై ఏపీ కాంగ్రెస్ చీఫ్ షర్మిల మరోసారి విమర్శలు గుప్పించారు. డీలిమిటేషన్ పై జగన్ మాట్లాడకుండా మౌనంగా ఉన్నారని... ఆయన మౌనానికి అర్థం నియోజకవర్గాల వునర్విభజనపై ప్రధాని మోదీకి మద్దతు ఇవ్వడమేనా? అని ఆమె ప్రశ్నించారు. జగన్ మౌనంగా ఉన్నారంటే... పరోక్షంగా డీలిమిటేషన్ కు మద్దతు ఇచ్చినట్టేనని అన్నారు. డీలిమిటేషన్ వల్ల దక్షిణాది రాష్ట్రాలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని చెప్పారు. ఈ విషయంలో దక్షిణాది రాష్ట్రాల పోరాటానికి ఏపీ కాంగ్రెస్ పూర్తి మద్దతు ప్రకటిస్తోందని తెలిపారు. అందరూ కలిసి ఐక్యంగా పోరాటం చేస్తేనే మోదీకి బుద్ధి వస్తుందని చెప్పారు. డీలిమిటేషన్ పై సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ మౌనం వహించడం ముమ్మాటికీ రాష్ట్ర ప్రజలను మోసం చేయడమేనని విమర్శించారు. డీలిమిటేషన్ పై చంద్రబాబు, పవన్ మాట్లాడాలని డిమాండ్ చేశారు. రాజకీయాలను పక్కన పెట్టి టీడీపీ, జనసేన, వైసీపీ డీలిమిటేషన్ కు వ్యతిరేకంగా ముందుకు రావాలని కోరారు.




# జనసేన శాసన సభ్యుల రహస్యభేటీ

● తమ ఆదేశాలను అధికారులు పట్టించుకోవడం లేదనే ఆవేదన ● టీడీపీ నేతలదే పెత్తనమంతా ● అధికారులూ వారి ఆదేశాలకే ప్రాధాన్యత ● ప్రజలు, కార్యకర్తలకు సమాధానం చెప్పలేని దుస్థితిలో జనసేన ఎమ్మెల్యేలు

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : జనసేన శాసన సభ్యులు ఇటీవల విజయవాడలో రహస్యంగా భేటీ అయినట్టు రాజకీయ వర్గాల్లో వినికిడి. కూటమి ప్రభుత్వంలో జనసేన కీలక పాత్ర పోషిస్తోంది. ముగ్గురు మంత్రులు జనసేన నుంచి బాధ్యతలు నిర్వహిస్తున్నారు. తాజాగా ఎమ్మెల్సీగా ఎన్నికైన నాగబాబు త్వరలో మంత్రి కానున్నారు. ఇదే సమయంలో జనసేన పార్టీకి చెందిన ఎమ్మెల్యేలు రహస్య భేటీ అయ్యారనే ప్రచారం కూటమి పార్టీల్లో సంచలనంగా మారింది. ఈ సమావేశంలో ఎమ్మెల్యేలు తమ నియోజక వర్గాల్లో పరిస్థితులు.. తమ మాట చెల్లుబాటు పైనే ప్రధా నంగా చర్చ చేసినట్లు సమాచారం. కీలక అంశాలు చర్చకు వచ్చినట్లు తెలుస్తోంది. రహస్య భేటీలో ఇటీవలే ఏపీ అసెంబ్లీ సమావేశాలు ముగిసాయి. ఇటు, జనసేన ఎమ్మెల్యేలు విజయవాడలోని ఒక హోటల్ లో రహస్యంగా సమావేశం నిర్వహించినట్లు తెలుస్తోంది. ఈ సమావేశానికి నాదెండ్ల మనో హర్ సైతం హాజరయ్యారని సమాచారం. మొత్తం 21 మంది ఎమ్మెల్యేల్లో మంత్రులుగా ఉన్న ముగ్గురు మినహా మిగిలిన 18 నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలు తాము ఎదుర్కొం టున్న పరిస్థితుల గురించి వివరించారు. అధికారులు తమ మాట వినడం లేదన్న ధోరణిలో మెజారిటీ ఎమ్మెల్యేలు ఆవేదన వ్యక్తం చేసినట్లు సమాచారం. ప్రతి పనికి జనసేన మంత్రుల దగ్గరకు వెళ్లాల్సి వస్తోందని మనోహర్ కు వివరించినట్లుగా తెలుస్తోంది. తమ నియోజకవర్గాల్లో టీడీపీ ఇంఛార్జ్ ల మాటకే ప్రాధాన్యత దక్కుతుందని వాపోయినట్లు చెబుతున్నారు. ఎందుకీ పరిస్థితి డిప్యూటీ సీఎంగా పవన్, మంత్రులుగా ఉన్న మనోహర్ .. దుర్గేశ్ నియోజకవర్గాల్లో మాత్రం వారి మాట చెల్లుబాటు అవుతుందని చెప్పుకొచ్చారు. తమ నియోజకవర్గాల్లో అధికారులకు ఏం చెప్పినా పట్టించు కోవటం లేదని మొర పెట్టుకున్నట్లు తెలుస్తోంది. కందుల దుర్గేశ్ నియోజకవర్గంలోనూ పరిస్థితులు భిన్నంగా ఉన్నా యని కొందరు ఎమ్మెల్యేలు ప్రస్తావించినట్లు సమాచారం. తాము నియోజకవర్గ ఎమ్మెల్యేలుగా కొనసాగుతున్నా.. పనులు అవ్వటం కోసం ముగ్గురు మంత్రుల చుట్టూ తిరి గాల్సిన పరిస్థితులు కొనసాగుతున్నాయని పేర్కొన్నట్లు తెలు స్తోంది. ఇదే రకంగా భవిష్యత్ లోనూ కొనసాగితే నియోజ కవర్గంలో తమకు విలువ లేకుండా పోతుందని.. పరిస్థితుల్లో మార్పు వచ్చేలా చర్యలు తీసుకోవాలని కోరినట్లు సమాచారం.

# శనివారం నో బ్యాగ్ డే



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : రాష్ట్రంలో విద్యావ్యవస్థను మెరుగుపరిచేందుకు విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ అనేక సంస్కరణలు తీసుకువస్తున్నారు. ఈ క్రమంలో పాఠశాల విద్యలో మరో కీలక నిర్ణయాన్ని ఆయన ఎక్స్ వేదికగా ప్రకటించారు. వచ్చే విద్యా సంవత్సరం నుంచి ప్రతి శనివారం నో బ్యాగ్ డే అమలు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల సమగ్ర వికాసం లక్ష్యంగా అనేక చర్యలు తీసుకుంటున్నామని ఆయన పేర్కొన్నారు. ఇప్పటివరకు మూడో శనివారం మాత్రమే ఉన్న నో బ్యాగ్ డేని వచ్చే విద్యా సంవత్సరం నుంచి ప్రతి శనివారం అమలు చేస్తామని చెప్పారు. ఆ రోజు విద్యార్థులకు క్విజ్‌లు, సమకాలీన అంశాలపై డిబేట్లు, సదస్సులు, క్రీడలు, వివిధ పోటీలు నిర్వహిస్తామని ఆయన ట్వీట్ చేశారు. పాఠశాల క్రీడల్లో విద్యార్థినీ విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్న వీడియోను లోకేశ్ షేర్ చేశారు. ఇందులో పలువురు ఉపాధ్యాయులు నో బ్యాగ్ డే అమలు చేసిన తర్వాత పాఠశాలల్లో పరిస్థితులను వివరించారు. విద్యార్థినీ విద్యార్థులు ఉత్సాహంగా పాఠశాలకు వస్తున్నారని, హాజరు శాతం కూడా పెరిగిందని ఉపాధ్యాయులు వెల్లడించారు. లోకేశ్ చేసిన ఈ ట్వీట్ సోషల్ మీడియాలో వైరల్ అయింది. అనేక మంది లోకేశ్ నిర్ణయాన్ని అభినందిస్తున్నారు. ఈ ట్వీట్‌కు గంటల వ్యవధిలోనే లక్షకు పైగా లైక్‌లు వచ్చాయి.

# ఆటో వాలాగా మంత్రి సవిత



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఏపీ బీసీ సంక్షేమం, చేనేత జౌళి శాఖ మంత్రి ఎస్. సవిత ఆటో వాలా గా మారారు. ఆదివారం శ్రీ సత్యసాయి జిల్లా పెనుకొండ పట్టణానికి చెందిన ఎన్.బీ.కే ఫ్యాన్స్, తెలుగుదేశం పార్టీ కార్యకర్త వడ్డే రాముకు స్వయం ఉపాధి కోసం మంత్రి సవిత తన సొంత నిధులతో నూతన ఆటోను కొనిచ్చారు. మంత్రి ఆటోను స్వయంగా నడిపి కార్యకర్త రాముకు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పార్టీ కోసం పనిచేసిన కార్యకర్తలకు తగిన విధంగా అండగా ఉండడంలో తన వంతు కర్తవ్యం గా ఈ కార్యక్రమం చేపట్టినట్టు తెలిపారు. ప్రతి కార్యకర్తకు అండగా ఉండేందుకే ప్రాధాన్యం ఇస్తానని హామీ ఇచ్చారు.

### టీటీడీ కీలక ప్రకటన .. 25, 30 తేదీల్లో

# వీఐపీ బ్రేక్ దర్శనాలు రద్దు

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఈ నెల 25,30 తేదీల్లో వీఐపీ బ్రేక్ దర్శనాలు రద్దు చేసినట్టు టీడీపీ అధికారులు తెలిపారు. 25న కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం, 30న ఉగాది సందర్భంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. తెలంగాణ ప్రజా ప్రతినిధుల సిఫారసు లేఖలను ఈ నెల 23న స్వీకరించి 24న దర్శనాలకు అనుమతి ఇవ్వనున్నట్టు వివరించారు.

# రెడ్ బుక్ రాజ్యాంగం : రజని



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : రెడ్ బుక్ రాజ్యంగం అమలులో భాగంగానే తన పైన ఏసీబీ కేసు నమోదు చేసినట్లు మాజీ మంత్దరి విడుదల రజనీ తెలిపారు. తనపై అక్రమ కేసు పెట్టారని మీడియాకు వివరించారు. తనపై ఫిర్యాదు చేసిన వారిని తానెప్పుడూ చూడలేదని చెప్పారు. తానంటే నరసరావుపేట ఎంపీ ఎల్ శ్రీకృాఎష్ణదేవరాయులకు చాలా కోపమని తెలిపారు. అది ఎందుకో తెలియదని వ్యాఖ్యానించారు. ఆ ఎంపీ ఆదేశాలతోనే తనపై కేసు పెట్టారని చెప్పుకొచ్చారు. తనను, తన కుటుంబాన్ని ఇబ్బంది పెట్టాలని చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రెడ్ బుక్ పాలనలో భాగం గానే తనపై ఈ అక్రమ కేసు పెట్టారన్నారు. తనపై కేసు పెట్టిన వారు టీడీపీకి చెందిన వారేనని విడదల రజిని వివరించారు. తాను ఏ తప్పు చేయకపోయినా.. తనన ఇబ్బంది పెడుతున్నార ని చెప్పుకొచ్చారు. వైసీపీలో ఉన్నప్పటి నుంచి శ్రీకృాఎష్ణదేవరాయకులకు తనపై కక్ష ఉందంటూ రజనీ ఆసక్తి కర వ్యాఖ్యలు చేసారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో ఎంపీగా శ్రీకృాఎష్ణదేవరాయలు ఉన్నారని రజనీ గుర్తు చేసారు. తనపై విజిలెన్స్ విచారణ చేయడానికి తానేం తప్పు చేశానని రజినీ ప్రశ్నించారు. రజనీ వైసీపీలో ఉన్న సమయంలోనే అప్పుడు నర్సరావుపేట నుంచి వైసీపీ ఎంపీగా ఉన్న లావు శ్రీక్రిష్ణ దేవరాయుల తో విభేదాలు ఉన్నాయి. ఎమ్మెల్యేగా, మంత్రిగా విడదల రజినీ ఏ రోజు.. లోక్ సభ సభ్యుడు లావు శ్రీకృా ఎష్ణదేవరాయులను పట్టించుకోలేదు. 2024 ఎన్నికల్లో తిరిగి లావు ఎంపీగా విజయం సాధించారు. ఇప్పుడు చిలకలూరిపేట కు చెందిన మర్రి రాజశేఖర్ ను టీడీపీలోకి తీసుకోవటంలో ఆయనదే కీలక పాత్ర. కాగా, తాజాగా రజనీ చేసిన వ్యాఖ్యలు రాజకీయంగా వైరల్ అవుతున్నాయి.

### కమ్మవారి సేవా సంఘం

# సేవలు విస్తృతం చేయాలి



ఒంగోలు, మేజర్‌న్యూస్ : ప్రకాశం జిల్లా కమ్మవారి సేవా సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఒంగోలులోని వి.కె.బి రెసిడెన్సీలో ఉభయ తెలుగు రాష్ట్రాల కమ్మ ప్రతినిధుల ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రకాశం జిల్లా కమ్మవారి సేవా సంఘం అధ్యక్షులు మండవ మురళీకృష్ణ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో గూడూరి సత్యనారాయణ, హైదరాబాద్ గన్ని భాస్కరరావు, తానా మాజీ అధ్యక్షులు కోమటి జయరాం, రాజమండ్రి జీవీ రాయుడు, గుంటూరు కొత్తపల్లి రమేష్ చంద్ర, గుంటూరు జస్టిస్ చల్లా కొండయ్య, సామినేని కోటేశ్వరరావు, అక్కిన ముని కోటేశ్వరరావు, టిటిడి బోర్డు సభ్యులు గుమ్మడి రామకృష్ణ, విజయవాడ మండలపు జగదీష్, హైదరాబాద్ కనకమెడల కళ్యాణ్ చక్రవర్తి, తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రకాశం జిల్లా కమ్మవారి సేవా సంఘం కమిటీ సభ్యులు పర్యవేక్షించారు. ఈ కార్యక్రమానికి సమన్వయకర్తగా మండవ రమ వ్యవహరించారు. ఈ సమావేశంలో రాష్ట్రస్థాయిలో అన్నీ జిల్లాల ప్రతినిధులకు ప్రాతినిధ్యం ఉండేలా కమ్మవారి సేవా సమాఖ్య, ఏపి అనే సంస్థను వివిధ సంఘాల పెద్దలతో ఏర్పాటు చేసి భవిష్యత్తులో కమ్మవారి అభ్యున్నతికై చేపట్టవల్సిన కార్యక్రమాల ప్రాధాన్యతను వివరించారు. 1. విద్య, వైద్యం, ఉపాధి కార్యక్రమాలపై విస్తృత దృష్టి సారించి కమ్మవారిలో ఆర్థికంగా వెనుబడిన, గ్రామీణ ప్రాంతంలో విద్యార్థినీ, విద్యార్థులకు నాణ్యమైన విద్య, వసతి ఉచితంగా అందజేయడం, రాష్ట్ర, కేంద్ర సర్వీస్ కమీషన్ ఇతర పోటీల పరీక్షలకు ఉచిత వసతి కల్పించి కోచింగ్ ఇప్పించుట. 2. ఆర్థికంంగా వెనుబడి వైద్యం చేయించుకోలేని నిరుపేదలకు వైద్య సహాయం, హెల్త్ ఇన్సూరెన్స్ కల్పించడం, మెరుగైన వైద్య సదుపాయాలు, వైద్య పరీక్షలు అందించడం. 3. నిరుద్యోగ యువతీ యువకులకు వృత్తి నైపుణ్యం పెంచేందుకు నిపుణులతో శిక్షణ ఇప్పించడం, వారికి ఉద్యోగం కల్పించుటలో సహాయం చేయటం, అర్హులైన వారికి స్వయం ఉపాధికల్పి ంచడం. 4. కమ్మ వారి చరిత్ర, కమ్మ ప్రముఖుల చారిత్ర గ్రంధాలు సేకరించి భావిత రాలకు తెలియచేసేలా లైబ్రరీ, డిజిటల్ లైబ్రరీ ఏర్పాటు చేయటం. 5. కమ్మవారి అభ్యున్నతిని ప్రతిబింబించేలా "రాష్ట్ర రాజధాని ప్రాంతంలో "కమ్మభవన్" నిర్మించి పైన తెలియజేసిన కార్యక్రమాల నిర్వహణ, అక్కడి నుండి పర్యవేక్షించుటం, కోచింగ్ సంస్థ మరియు వసతి కల్పించటం, లైబ్రరీ మరియు డిజిటల్ లైబ్రరీ ఏర్పాటు చేయటం, సమావేశ మందిరం నిర్మించటం మొదలైనవి ఏర్పాటు చేయాలి.



# రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉండాలి

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉండాలని దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ఆకాంక్షించారు. ఆదివారం దేవాదాయ ధర్మాదాయ శాఖ మాత్యులు కొండా సురేఖ గారు ధూప దీప నైవేద్య అర్చక సంఘం తెలంగాణా రూపొందించిన విశ్వా వసు నామ సంవత్సర పంచాంగమును ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి అర్చకులను ఉద్దేశించి మంత్రి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని దానికి భగవంతుని కృాఎప ఉండాలని దానికి అర్చకులుగా మీ వంతు సహకారంగా క్షేమంగా సుభిక్షంగా ఉండేందుకు ప్రతినిత్యం భగవంతుని అర్చన చేయాలని సూచించారు. తెలంగాణలో రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అర్చకులకు ప్రతినెలా వేతనాలు అందే విధంగా చూస్తున్నామని త్వరలో కూడా ధూప దీప నైవేద్య అర్చకులకు మెరుగైన వేతనం అందే విధంగా కృాఎషి చేస్తానని ప్రకటించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శైలజ రామయ్య ర్, దేవాదాయ శాఖ కమిషనర్ శ్రీధర్ గారు, అడిషనల్ కమిషనర్ కృాఎష్ణవేణి, రీజనల్ కమిషనర్ రామకృాఎష్ణారావు పాల్గొని పంచాంగాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన రాష్ట్ర అధ్యక్షులు దౌలతాబాద్ వాసుదేవ శర్మ మాట్లాడుతూ నామ సంవత్సరం తెలంగాణ రాష్ట్రం సుసపన్నం గా వెలుగొందుతుందని అన్నారు. అర్చకుల ఆశయ సాధన కొరకు రాష్ట్ర సంఘం నిర్విరామంగా శ్రమిస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శులు అన్నవజ్జల ప్రసాద్ శర్మ తిరునగరి వెంకటాద్రి స్వామి కోశాధికారి నందనం హరికిషన్ శర్మ వర్కింగ్ ప్రెసిడెంట్ ఫణి కుమార్ శర్మ కన్వీనర్ అమరేశ్వర శర్మ విశాలాక్షి ఉపాధ్యక్షులు మహేషు, ఇతర రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వివిధ జిల్లాల నుండి కార్యవర్గ సభ్యులు అర్చకులు విచ్చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## డీలిమిటేషన్‌పై కాంగ్రెస్, బీఆర్ఎస్

# నిజస్వరూపం బహిర్గతం

● తప్పుడు ప్రచారం చేస్తున్న ప్రతిపక్షాలు ● దక్షిణ భారత అభివృద్ధిపై బీజేపీ ధృక్పథం ● కేంద్రమంత్రి జి.కిషన్ రెడ్డి



తెలంగాణ బ్యూరో్ప్రతినిధిః భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో కేంద్ర మంత్రి, బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ప్రసంగంలో కీలక అంశాలు వెలువడ్డాయి. ఆయన మాట్లాడుతూ పార్లమెంట్ నియోజకవర్గాల పునర్విభజన (డీలిమిటేషన్) అంశంపై కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల నిజస్వరూపం బయటపడిందని పేర్కొన్నారు. చెన్నైలో జరిగిన సమావేశంలో ఈ రెండు పార్టీలు పోటీపడి మాట్లాడిన తీరు, దేశంలో లేని సమస్యను సృాఎష్టించి బీజేపీకి వ్యతిరేకంగా కలిసి పనిచేయడం, వారి అసలు ఉద్దేశ్యాన్ని బహిర్గతం చేసిందని తెలిపారు. డీలిమిటేషన్ అంశంపై ఇప్పటివరకు పార్లమెంట్లో కానీ, కేబినెట్లో కానీ ఎలాంటి చర్చ జరగలేదని స్పష్టంగా తెలిపారు. కానీ కొన్ని రాజకీయ పార్టీలు దక్షిణాదికి అన్యాయం జరుగుతోందన్న తప్పుడు ప్రచారంతో ప్రజలను మభ్యపెట్టాలని చూస్తున్నాయని ఆరోపించారు. తమిళనాడులో డీఎంకే పాలన అవినీతితో నిండిపోయిందని, స్టాలిన్ కుటుంబ పాలనపై ప్రజల్లో పెరుగుతున్న వ్యతిరేకతను దాచిపెట్టేందుకు డీలిమిటేషన్ అంశాన్ని రాజకీయంగా ఉపయోగించుకుంటున్నారని విమర్శించారు. భారతీయ జనతా పార్టీ దక్షిణాది ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృాఎషి చేస్తోందని, భవిష్యత్తులో కూడా అదే విధంగా కొనసాగుతుందని ఆయన పేర్కొన్నారు. బీజేపీ దక్షిణాదిలో బలపడకూడదన్న కుట్రతో కాంగ్రెస్, డీఎంకే, బీఆర్ఎస్ పార్టీలు కలసి దుష్ప్రచారం చేస్తున్నాయని ఆరోపించారు. ప్రజల పట్ల తమ విధేయతను నిరూపించుకున్న బీజేపీ, రాష్ట్రాల్లో ఏ ప్రభుత్వం ఉన్నా వివక్ష లేకుండా అభివృాఎద్ధి పనులను కొనసాగిస్తోందని స్పష్టం చేశారు. నియోజకవర్గాల పునర్విభజన గురించి చట్ట ప్రక్రియ చాలా స్పష్టమైనదని, ముందుగా జనాభా లెక్కల సేకరణ జరగాల్సి ఉంటుందని, ఆ తర్వాతే చర్చలు, నిర్ణయాలు తీసుకోవచ్చని వివరించారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకుడు కేటీఆర్ కలిసి డీలిమిటేషన్ అంశాన్ని కేంద్రంపై దుష్ప్రచారానికి వాడుకోవడం తగదని పేర్కొన్నారు. గత పదిన్నరేళ్లుగా నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం అభివృాఎద్ధి చెందుతుందని, సమర్థవంతమైన పరిపాలనతో ప్రపంచానికి ఆదర్శంగా నిలుస్తుందని వివరించారు. తప్పుడు ప్రచారాలను ప్రజలు తిప్పికొట్టాలని, దేశ అభివృాఎద్ధిలో భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు.

# పెంచిన రిజర్వేషన్లను వెంటనే అమలు చేయాలి

● అందుకోసం ప్రభుత్వం జీవో జారీ చేయాలి ● 42 శాతంకు పెంచుతూ రెండు బిల్లులు పాస్ చేయడం చారిత్రాత్మకం
● ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక కృతిజ్ఞతలు ● 26 బి.సి సంఘాల సమావేశంలో బీసీ నేత, ఎంపీ ఆర్.కృష్ణయ్య డిమాండ్



తెలంగాణ బ్యూరో్ప్రతినిధిః కాంగ్రెస్ ప్రభుత్వం పెంచిన రిజర్వేషన్లను వెంటనే అమలు చేసేందుకు జీవో జారీ చేయాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, ఎంపీ ఆర్.కృాఎష్ణయ్య డిమాండ్ చేశారు. అసెంబ్లీలో బీసీ బిల్లు పెట్టి బీసీలకు విద్యా, ఉద్యోగ రిజర్వేషన్లు 29 శాతం నుంచి 42 శాతంకు పెంచుతూ అలాగే స్థానిక సంస్థల రిజర్వేషన్లను 20 శాతం నుంచి 42 శాతంకు పెంచుతూ రెండు బిల్లులు పాస్ చేయడం చారిత్రాత్మకం అందుకు ముఖ్యమంత్రికి కృాఎతిజ్ఞతలు తెలుపుతున్నాం. ఆదివారం బి.సి భవన్ లో 26 బి.సి. కుల సంఘాల నాయకులు శ్రీ మణికంఠ, రాజు నేత అధ్యక్షతన సమావేశం జరిపారు. భవిష్యత్ కార్యాచరణ గురించి చర్చించారు. ఈ సందర్భంగా ఆర్. కృాఎష్ణయ్య ప్రసంగిస్తూ ఈ బిల్లు చట్టం చేయాలి. వెంటనే ప్రభుత్వం రెండు జీవోలు జారీ చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాం. ఈ బిల్లులను కేంద్రానికి పంపి రాష్ట్ర ప్రభుత్వం చేతులు దులుపుకోవాలని చూడడం సరికాదు. బీహార్, తమిళనాడు ప్రభుత్వాలు గతంలో అనుసరించిన విధాన ప్రక్రియను ఇక్కడ కూడా పాటించాలని కోరారు. బీహార్ లో, తమిళనాడులో రిజర్వేషన్లు పెంచినప్పుడు బిల్లులు పాస్ చేయడానికి చట్టాలు చేసినప్పుడు మొదట ఉవోలు జారీ చేసి ఉద్యోగాలు భర్తీ చేశారు. తర్వాత కొందరు కోర్టు పోయినప్పుడు. సుప్రీంకోర్టు రిజర్వేషన్లను కొట్టివేస్తే అప్పుడు రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంపై వత్తిడి తెచ్చి రాజ్యాంగ సవరణ చేసింది. ఈ ధపా సుప్రీంకోర్టుకు ఎవరైనా వెళ్ళినా బీసీల కేసు గెలుస్తుంది. ఎందుకంటే జనాభా లెక్కలు ఉన్నవి. అసెంబ్లీ చట్టం చేసింది. అలాగే సుప్రీంకోర్టు ఈడబ్లూఎస్ కేసులో 50% సీలింగ్ ఎత్తివేసింది. ఇప్పుడు అన్ని కొనాలలో చూస్తే కేసు గెలుస్తుంది. చట్టపరమైన, న్యాయపరమైన, రాజ్యాంగపరమైన అవరోధాలు లేవు. కావున కేసు గెలుస్తుంది. జయలలిత గతంలో తమిళనాడు బీసీల కొరకు తమిళనాడు నుండి అఖిలపక్షాన్ని తీసుకొని వచ్చి ఢిల్లీలోనే ఉండి ఇక్కడ బిల్లు పాస్ అయ్యేంతవరకు తమిళనాడు బీసీ రిజర్వేషన్ బిల్లు పాస్ అయ్యేంతవరకు ఇక్కడి ఉన్నారన్న విషయాన్ని గుర్తు చేశారు. అలాగే బిహార్ లో ఇటీవల అసెంబ్లీలో బిల్లు పాస్ అయిన ప్రభుత్వం జారీ చేసింది. ఉద్యోగాలు కూడా భర్తీ చేశారు. ఆ తరువాత కోర్టులో కేసు వేశారు. ఇక్కడ కూడా మొదట న్యాయ నిపుణులను సంప్రదించాలి. అని సలహా ఇచ్చారు. ఈ ప్రక్రియ అంత పాటించి కూడా కేంద్రం మీద నెత్తి చేతులు దులువు కోరాదు. మొత్తం ప్రణాళిక పాటించాలని కోరారు. చట్టసదలలో బీసీ.లకు 50శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని, దేశ వ్యాప్తంగా సమగ్ర కులగణనను చేపట్టాలని డిమాండి చేశారు. మహిళా రిజర్వేషన్ బిల్లులో బీసీ మహిళలకు నీటి కోటా కల్పించాలని, విద్య, ఉద్యోగాలలో బీసీలకు 50శాతం రిజర్వేషన్లు పెందాలని అన్నారు. కేంద్రంలో ప్రత్యేక బీసీ మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని, బీసీ ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లుకల్పించాలని, బీసీ విద్యార్థులకు 100 శాతం ఫీజు రీయింబర్స్మెంట్ ఇవ్వాలని అన్నారు. జాతీయ స్థాయిలో ఓబీసీ సిట్ ప్లాన్ ఏర్పాటు చేయాలని, ఈడబ్ల్యూస్ రిజర్వేషన్లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మణికంఠ, రాజు నేతి, నీల వెంకటేష్, రాజేందర్, అనంతయ్య, మోదీ రామ్ దేవ్, భాస్కర్ ప్రజాపతి రమాదేవి, గుజ్జరి రాఘవేందర్, యాదయ్య గౌడ్, నర్సింహా గౌడ్, నరేశ్ ముదిరాజ్, స్వామి గౌడ్, రవీందర్ యాదవ్, కుమార్: యాదవ్ మల్లేశం, బాలయ్య, బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్, బీజేపీ దొందూ దొందే

● అడుగడుగునా తెలంగాణకు అన్యాయమే ● బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



తెలంగాణ బ్యూరో్ప్రతినిధి: కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ, ఏండ్లకేండ్లు ఈ ప్రాంతాన్ని పాలించిన కాంగ్రెస్ పార్టీ తెలంగాణకు అడుగడుగున అన్యాయమే చేశాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. కాంగ్రెస్, బీజేపీ దొందూ దొందేనని విమర్శించారు. వీళ్లలో ఒకరు మంచోళ్లు, మిగతావాళ్లు లంగలు అన్నట్టు కాదని, ఇద్దరూ ఇద్దరేనని వ్యాఖ్యానించారు. బీజేపీ 1998 నుంచి తెలంగాణను మోసం చేస్తోందని, ఇక కాంగ్రెస్ పార్టీ మోసాల గురించి చెప్పనక్కరలేదని, ఏండ్లుగా మోసమేనని అన్నారు. 2014 ఎన్నికల సందర్భంగా మోదీ ప్రతి ఒక్కరి ఖాతాలో రూ.15 లక్షల చొప్పున వేస్తానని అన్నారని, మరి మీ ఖాతాల్లోకి రూ.15 లక్షలు వచ్చినయా..? అని కేటీఆర్ ప్రశ్నించారు. రూ.15 లక్షలు కాదు కదా.. కనీసం 15 రూపాయలు ఇయ్యకపోయినా కరీంనగర్లో బీజేపీకి ఓట్లు మాత్రం బాగనే గుద్దుతున్నరని వ్యాఖ్యానించారు. అంతేగాక ఏడాదికి 2 కోట్ల ఉద్యోగాలిస్తానని మోదీ చెప్పిండని, మరి 11 ఏళ్లలో 22 కోట్ల ఉద్యోగాలు రావాలని, మరె వచ్చినయా అని ప్రశ్నించారు. అక్కడ బీజేపీ మోసం, ఇక్కడ కాంగ్రెస్ మోసం అని విమర్శించారు. అక్కడ బీజేపీ.. ఖాతాల్లో నగదు, ఉద్యోగాల పేరు చెప్పి మోసం చేసిందని, ఇక్కడ కాంగ్రెస్ ఆరు గ్యారంటీలు, 420 అబద్ధపు హామీలు, చేతగాని మాటలతో మోసం చేసిందని కేటీఆర్ ఆరోపించారు. తాను చెప్పిన నక్క కథ కాంగ్రెస్ గురించో, బీజేపీ గురించో కాదని, కాంగ్రెస్, బీజేపీ ఇద్దరి గురించని అన్నారు. కథలో నక్క రంగు బయటపడినట్టే వీళ్ల అసలు రంగు కూడా బయటపడే రోజు వస్తదని వ్యాఖ్యానించారు. బీజేపీ మోసం నిన్న ఇయ్యాల మొదలైంది కాదని చెప్పారు.
కేటీఆర్ ఇంకా ఏమన్నారంటే.. 1998లో ఒక ఓటు వేయండి రెండు రాష్ట్రాలు ఇస్తమని బీజేపీ కాకినాడలో ఒక తీర్మానం చేసింది. మరి బీజేపీ రాష్ట్రం ఇచ్చిందా..? ఇయ్యలే. కాకినాడ తీర్మానాన్ని కాకి ఎత్తుకుపోయింది. బీజేపీ అయ్యాల్నే అట్ల మోసం చేసింది. ఇగ కాంగ్రెస్ మోసం గురించి చెప్పనక్కరలేదు. ఆ పార్టీ మొదటి నుంచి తెలంగాణను మోసం చేస్తూనే వచ్చింది. కాంగ్రెస్ ఇందిరమ్మ రాజ్యం తీసుకొస్తమని చెప్పిన ఓట్లేసింద్రు. ఇందిరమ్మ రాజ్యంల ఎంత అరాచకం జరిగిందో కొందరు మర్చిపోయినట్లున్నరు. అని వ్యాఖ్యానించారు
ఇయ్యాల భూమికి జానెడున్నోడు, మూడు ఫీట్లున్నోడు ఎగిరెగిరి పడుతున్నడు కాంగ్రెస్, బీజేపీలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు. ఆ పార్టీలు రెండూ తెలంగాణ ప్రజలను ఏళ్లుగా మోసం చేస్తున్నాయని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీపైనా, రేవంతడ్డిపైనా, బీజేపీపైన విమర్శలు గుప్పించారు. కేసీఆర్ ఉద్యమం మొదలుపెట్టిన సందర్భాన్ని గుర్తుచేశారు. కేసీఆర్ తెలంగాణ ఉద్యమం మొదలుపెట్టినప్పుడు చేసిన వాగ్దానాన్ని కేటీఆర్ ప్రస్తావించారు. తాను గొంగలి పురుగునైనా ముద్దాడుతా.. కుష్ఠురోగినైనా కౌగిలించుకుంటా.. ఆరెస్సెస్ నుంచి ఆర్ఎస్యూ దాకా, లెఫ్ట్ నుంచి రైట్ దాకా అన్ని పార్టీలను కలువుకుపోతా.. మీరు ఓట్లేసి మమ్మల్ని ఎంపీలు, ఎమ్మెల్యేలు చేస్తే ఢిల్లీ మెడలు వంచి తెలంగాణ సాధిస్తా.. మధ్యలో తప్పుకుంటే రాళ్లతో కొట్టి చంపండి.. అని నాడు కేసీఆర్ చెప్పిన సందర్భాన్ని గుర్తుచేశారు. అంతటి చిత్తశుద్ధితో కేసీఆర్ పార్టీ పెట్టారని అన్నారు. ఇయ్యాల భూమికి జానెడు ఉన్నోడు, మూడు ఫీట్లు ఉన్నోడు ఎగిరెగిరి పడుతున్నడని, తెలంగాణ గురించి ఏం తెల్వనోడు గూడా కేసీఆర్ ఏంజేసిండని మాట్లాడుతున్నరని ఎద్దేవా చేశారు. కాలం మనది కానప్పుడు వానపాములు కూడా నాగుపాములై బుసలు కొడుతుంటే చూడాలని, గ్రామ సింహాలు కూడా సింహాల లెక్క గర్జిస్తుంటే చూడాలని చెప్పారు

## దక్షిణాది రాష్ట్రాల ప్రత్యేక

# దేశం డిమాండ్ కచ్చితంగా వస్తుంది



తెలంగాణ బ్యూరో్ప్రతినిధిః డీలిమిటేషన్ (నియోజకవర్గాల పునర్విభజన) అంశం దక్షిణాది రాష్ట్రాలను కుదిపేస్తోంది. ప్రస్తుత జనాభా ప్రాతిపదికన నియోజకవర్గాలను పునర్విభజన చేస్తే లోక్ సభలో దక్షిణాది రాష్ట్రాలకు ప్రాతినిధ్యం తగ్గిపోతోందనే ఆందోళన వ్యక్తమవుతోంది. ఈ నేపథ్యంలో దక్షిణాదికి చెందిన రాష్ట్రాలు డీలిమిటేషన్ ను వ్యతిరేకిస్తున్నాయి. తాజాగా ఈ అంశంపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ స్పందిస్తూ సంచలన వ్యాఖ్యలు చేశారు. డీలిమిటేషన్ వల్ల దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరుగుతుందని చెప్పారు. దక్షిణాది రాష్ట్రాలను చిన్నచూపు చూస్తే... దక్షిణాది ప్రత్యేక దేశం కావాలనే డిమాండ్ కచ్చితంగా వస్తుందని అన్నారు. దక్షిణాదిన తిరుగుబాటు వస్తుందని చెప్పారు. బీజేపీపై డీలిమిటేషన్, బీసీ రిజర్వేషన్ల కత్తులు వేలాడుతున్నాయని... వాటిని సమర్థవంతంగా చేయకపోతే బీజేపీకి ఇబ్బందులు తప్పవని అన్నారు.

# ఎల్ అండ్ టీపైనా క్రిమినల్ ప్రాసిక్యూషన్

● మేడిగడ్డ బ్యారేజీ నిర్మాణంలో లోపాలు ● సీకెంట్ పైల్స్ నిర్మాణంలో వైఫల్యంతోనే మేడిగడ్డ ఏడో బ్లాక్ కుంగింది ● దాని పునర్నిర్మాణ ఖర్చును నిర్మాణ సంస్థ నుంచే వసూలు చేయాలి ● తుది నివేదికలో విజిలెన్స్ సిఫార్సు



తెలంగాణ బ్యూరో్ప్రతినిధి: మేడిగడ్డ బ్యారేజీ నిర్మాణం, నిర్వహణ సమయంలో ఇంజినీర్లు, కాంట్రాక్టు సంస్థ నిర్లక్ష్యం, నిర్మాణంలో లోపాలు ఏడో బ్లాకు కుంగడానికి కారణమై ప్రభుత్వ ఖజానాకు భారీగా నష్టం వాటిల్లిందని, ప్రాజెక్టు లక్ష్యం నెరవేరలేదని విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ పేర్కొంది. బ్యారేజీ నిర్మాణంలో కీలకమైన సీకెంట్ పైల్స్ వేయడంలో తీవ్ర లోపం జరిగిందని, ప్రైమరీ పైల్స్ వేసిన ఒకట్రెండు రోజుల్లో ఆర్సీసీ సీకెంట్ పైల్స్ వేయాల్సి ఉండగా.. నెల నుంచి నెలన్నర తర్వాత వేశారని వెల్లడించింది. సీకెంట్ పైల్స్ ఎలా వేయాలన్నదానిపై తమ అంతర్గత డాక్యుమెంట్నే నిర్మాణ సంస్థ ఎల్ అండ్ టీ–పీఈఎస్ అమలు చేయలేదని, నీటిపారుదల శాఖకు చెందిన ఫీల్డ్ ఇంజినీర్లు, క్వాలిటీ కంట్రోల్ ఇంజినీర్లు కూడా నిమ్మకు నీరెత్తినట్లుగా ఉండిపోయారని పేర్కొంది. ఫీల్డ్ ఇంజినీర్లకు సీకెంట్ పైల్స్ గురించి అవగాహన లేదని, ఉన్నతస్థాయి ఇంజినీర్లు పర్యవేక్షణ చేయలేదని పేర్కొంది. సీడీవో ఆమోదించిన డ్రాయింగులను అమలు చేయలేదని, లోపభూయిష్ఠ నిర్మాణం వల్ల ఈ పరిస్థితి తలెత్తిందని వివరించింది. సీకెంట్ పైల్స్ నిర్మాణంలో లోపం వల్ల రాఫ్ట్ కింద పైపింగ్ ఏర్పడి గుంతలు ఏర్పడ్డాయని, అంతిమంగా ఏడో బ్లాక్ కుంగిందని విజిలెన్స్ తుది నివేదికలో స్పష్టం చేసింది. మేడిగడ్డ బ్యారేజీ కుంగడానికి నిర్మాణ సంస్థ చర్యలు కూడా కారణమని, ప్రభుత్వ ఖజానాకు భారీ నష్టం వాటిల్లడానికి కారణమైందని, 2021 డ్యాం సేఫ్టీ చట్టం, పీడీపీపీ చట్టం–1984, పీసీ యాక్టు–1988, ఐపీసీలోని 120(బీ), 336, 409, 418, 423, 426 ప్రకారం సంస్థపై క్రిమినల్ ప్రాసిక్యూషన్కు చర్యలు తీసుకోవాలని నీటిపారుదల శాఖ ముఖ్య కార్యదర్శికి సిఫార్సు చేసింది. మేడిగడ్డ ఏడో బ్లాకు స్థానంలో కొత్తది నిర్మించడానికి అయ్యే వ్యయాన్ని నిర్మాణ సంస్థ నుంచి వసూలు చేయాలని సూచించింది. క్రిమినల్ ప్రాసిక్యూషన్కు సిఫార్సు చేసిన 17 మంది ఇంజినీర్లపైనా ఈ చట్టాల ప్రకారమే చర్య తీసుకోవాలని సూచించింది

# జిల్లా, నియోజకవర్గ స్థాయి కమిటీల ఏర్పాటు

● కసరత్తు చేస్తున్న సచివాలయ కార్యదర్శులు ● ప్రణాళిక శాఖ ఉత్తర్వులు

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : స్వర్ణాంధ్ర విజన్ –2047 అమలు కోసం జిల్లా, నియోజకవర్గ స్థాయిల్లో కమిటీలను రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది. జిల్లా స్థాయిలో విజన్ అమలు బాధ్యత విజన్ అమలు బాధ్యత ఆ జిల్లా ఇన్ఛార్జ్ మంత్రికి అప్పగించారు. సభ్యులుగా లోక్సభ, రాజ్యసభ ఎంపిలు, ఎమ్మెల్యే, ఎంపిలు, జెడ్పీ ఛైర్మన్, మున్సిపల్ కార్పొరేషన్ల మేయర్లు ఉంటారు, ఉపాధ్యక్షునిగా జిల్లా కలెక్టర్, కన్వీనర్గా సిపిఓ వ్యవహరిస్తారు. నియోజకవర్గాల యూనిట్కు స్థానిక ఎమ్మెల్యే ఛైర్మన్గా, నియోజకవర్గ ప్రధాన కేంద్రంలోని ఎంపిడివో కన్వీనర్గా ఎమ్మెల్సీ, మున్సిపల్ ఛైర్పర్సన్, ఆర్డీవో, ఇతర మున్సిపల్ కమిషనర్లు సభ్యులుగా ఉంటారు. సచివాలయాల కమిటీల్లో వాటి స్థాయిని బట్టి స్థానిక సర్పంచు, కార్పొరేటర్, వార్డు కౌన్సిలర్ ఛైర్మన్గా వ్యవహరిస్తారు. అదే సమయంలో క్షేత్రస్థాయిలో విజన్ అమలు బాధ్యతలను గ్రామ, వార్డు సచివాలయాల కార్యదర్శులకు అప్పగించాలని కూడా ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు జారీ చేసిన ఉత్తర్వుల్లో ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా పనిచేస్తున్న వారిలో కొరతమందిని ఈ విధానం అమలుకోసం ఎరపిక చేయనున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల్లో ఒక్కో నియోజకవర్గానికి ఐదుగురు చొప్పున 875 మందిని ఎరపికచేయనున్నారు. స్టాటస్టిక్స్, గణారక, ఎకనామిక్స్, కామర్స్, కంప్యూటర్ సైన్స్, ఎంబిఏ, పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్, రాజకీయ శాస్త్రం, వ్యవసాయం, ఇంజనీరిరగ్ అంశాల్లో డిగ్రీ అర్హత కలిగిన వారు నియోజకవర్గాల్లో పనిచేసేందుకు అర్హులుగా నిర్ణయించారు. అలాగే జిల్లాకు ఐదుగురు చొప్పున 130 మందిని జిల్లా స్థాయి విజన్ అమలుకు వినియోగించుకోనున్నారు. వివిధ ప్రభుత్వ శాఖల్లో శాఖకు ఇద్దరు చొప్పున 70 మందిని, ప్రణాళిక శాఖల్లో మరో 25 మంది కార్యదర్శులను ఎంపిక చేసి వినియోగించుకోవాలని నిర్ణయించారు.

ఆన్ డ్యూటీ కింద

ఎరపిక చేసిన కార్యదర్శులు ఆన్ డ్యూటీ కింద తమకు అప్పగించిన ప్రాంతాల్లో, శాఖల్లో పనిచేయాల్సి ఉంటుంది. ముందుగా ఏడాదిపాటు వారిని ఓడి విధానంలో కొనసాగిస్తారు. అలాగే నాలుగు విభాగాల్లో పనిచేస్తున్న కార్యదర్శులనే విజన్కు వినియోగించుకోవాలని నిర్ణయించారు. మహిళ పోలీస్, సర్వే అసిస్టెరట్, రెవెన్యూ కార్యదర్శి, ప్లానింగ్ రెగ్యులేషన్ కార్యదర్శులను విజన్కు వాడుకోవాలని నిర్ణయించారు. వీరి ఎంపిక బాధ్యతను కలెక్టర్లకు అప్పగించారు. ఈ మేరకు ఏర్పాటు చేసే కమిటీకి కలెక్టర్ ఛైర్మన్గా వ్యవహరిస్తారు.

SWARNA
ANDHRA@2047
Vision Plan

## తిరుమలను తలపించేలా అమరావతిలో

# శ్రీవారి ఆలయం

● ఆలయం చుట్టూ భారీ ప్రాకారం, ప్రధాన ముఖద్వారం, ఏడంతస్తుల్లో మహారాజ గోపుర నిర్మాణం
● రూ. 185 కోట్లు ఖర్చు చేయనున్న ప్రభుత్వం
● శ్రీవారి ఆలయాన్ని ఆధ్యాత్మిక క్షేత్రంగా తీర్చిదిద్దనున్న ప్రభుత్వం



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో తిరుమలను తలపించేలా శ్రీవారి ఆలయాన్ని నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఆలయం చుట్టూ భారీ ప్రాకారం, ప్రధాన ముఖద్వారం వద్ద ఏడు అంతస్తులతో మహారాజ గోపురం, మూడు దిక్కుల్లో ఐదు అంతస్తులతో గోపురాలు, మాడ వీధులు, పుష్కరిణితోపాటు స్వామివారికి నిత్య కైంకర్యాలు, ఉత్సవాలతో అమరావతిలోని శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయాన్ని ప్రముఖ ఆధ్యాత్మిక క్షేత్రంగా తీర్చిదిద్దనున్నారు.
రాజధాని నిర్మాణ పనులతోపాటు సమాంతరంగా ఆలయ నిర్మాణాన్ని కూడా చేపట్టనున్నారు. ఇందుకోసం రూ. 185 కోట్లు ఖర్చు చేయనున్నారు. అమరావతిలో శ్రీవారి ఆలయాన్ని నిర్మించాలని ఏడేళ్ల క్రితమే అప్పటి టీడీపీ ప్రభుత్వం నిర్ణయించింది. వెంకటపాలెం వద్ద ప్రధాన అనుసంధాన రహదారికి, కృాఎష్ణా కరకట్టకు మధ్యలో 25 ఎకరాల భూమిని కూడా కేటాయించింది. రూ. 150 కోట్లతో నిర్మించాలని నిర్ణయించారు. ఈ ప్రతిపాదనకు 2018లో టీటీడీ ధర్మకర్తల మండలి ఆమోదం కూడా తెలిపింది.పనులు ప్రారంభించిన కొన్నాళ్లకే వైసీపీ అధికారంలోకి రావడంతో ఈ పనులు ఎక్కడివక్కడ నిలిచిపోయాయి. రూ. 150 కోట్లు ఖర్చు చేస్తామన్న టీటీడీ అంచనా వ్యయాన్ని రూ. 36 కోట్లకు పరిమితం చేయడంతో ప్రధాన ఆలయం, లోపలి ప్రాకారం, ఒక రాజగోపురం, ధ్వజస్తంభ మండపాల నిర్మాణంతో సరిపెట్టింది. ఇప్పుడు మళ్లీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో ఆలయ నిర్మాణానికి ముందడుగు పడింది.

## క్రికెట్ బెట్టింగులు జోలికెళ్ళి

# జీవితాలు నాశనం చేసుకోకండి

● క్రికెట్ బెట్టింగ్ నిర్వాహకులు, పందెం రాయుళ్లుపై ప్రత్యేక నిఘా
● బెట్టింగులకు పాల్పడినా, నిర్వహించినా కఠిన చర్యలు...
● బెట్టింగ్ ముఠాల కార్యకలాపాల పట్ల యువత అప్రమత్తంగా ఉండాలి ● క్రికెట్ బెట్టింగులు పాల్పడినా, సహకరించినా కఠిన శిక్షలు.. ● డీజీపీ హరీష్ కుమార్ గుప్తా



అమరావతి: ఐపీఎల్ క్రికెట్ సీజన్ నేపథ్యంలో బెట్టింగ్ కార్యకలాపాలపై డీజీపీ హరీష్ కుమార్ గుప్తా సీరియస్. అమాయక ప్రజలను యువతను లక్ష్యంగా చేసుకొని క్రికెట్ బెట్టింగ్ ద్వారా ఎక్కువ డబ్బు సంపాదించవచ్చని వారిని ప్రలోభ పెట్టి క్రికెట్ బెట్టింగులు నిర్వహిస్తున్న వారిని వదిలే ప్రసక్తే లేదని వారిని చట్టం ముందు నిలబెట్టి కఠినంగా శిక్షిస్తామని డిజిపి హెచ్చరించారు. ఐపీఎల్ క్రికెట్ సీజన్ నేపథ్యంలో ఆన్ లైన్, ఆఫ్ లైన్ బెట్టింగులు, బుకీల కదలికలపై ప్రత్యేక పోలీసు నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. క్రికెట్ బెట్టింగులు నిర్వహించే వ్యక్తుల సమగ్ర సమాచారం పోలీస్ శాఖ వద్ద ఉందని అన్నారు. వినోదం కోసమే క్రికెట్ చూడాలని, బెట్టింగుల వైపు ప్రజలు మొగ్గుచూపుకూడదని పిలుపునిచ్చారు.అప్పులు చేసి బెట్టింగులు పెట్టి కుటుంబాలను చిన్నాభిన్నం చేసుకోవద్దు అన్నారు. బెట్టింగ్ ఆన్ లైన్ బెట్టింగ్ యాప్ ల పట్ల యువత మరియు విద్యార్థులు ఎక్కువుగా ఆకర్షితులు అవుతున్నారని వారిపై తల్లిదండ్రులు ప్రత్యేక నిఘా పెట్టాలని అన్నారు.యువత బెట్టింగ్ రాయుళ్ళ వలలో పడకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. క్రికెట్ బెట్టింగులు పాల్పడినా, సహకరించినా కఠిన శిక్షలు తప్పవని హెచ్చరించారు.
ఈ తరహా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడేవారిని వ్యవస్థీకృాఎత నేరస్తులుగా పరిగణించి చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు.బెట్టింగులు జరుగుతున్నట్టు సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు తెలియచేయవలసిందిగా ప్రజలకు విజ్ఞప్తి చేశారు. బెట్టింగ్ ముఠాల చేతిలో మోసపోయిన వాళ్ళు ఫిర్యాదు చేస్తే నిందితులపై కేసు నమోదు చేసి చర్యలు చేపడతామన్నారు.

## చిన్న ఉద్యోగం అని

# చులకన భావనతో చూడొద్దు




తెలంగాణ బ్యూరో్ప్రతినిధి: చిన్న ఉద్యోగం అని చులకన భావంతో చూడవద్దు, ఇంటిని వీడి అడుగు బయట పెట్టండి అని మహిళలను ఉద్దేశించి మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్రావు వ్యాఖ్యానించారు. నీవు నీ కాళ్ళమీద నిలబడ్డప్పుడు మాత్రమే ప్రశ్నించగల్గుతావ్, బ్రతకగలుగుతావ్ అని హరీశ్రావు పేర్కొన్నారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలోని విపంచి కళానిలయంలో మహిళా జాబ్ మేళాను హరీశ్రావు ప్రారంభించారు. ఈ జాబ్ మేళాకు వివిధ ప్రాంతాల నుండి వందలాది మహిళలు తరలివచ్చారు. ఈ సందర్భంగా హరీశ్రావు మాట్లాడుతూ.. జీవితంలో ఎవరైనా మొదటి అడుగుతోనే ప్రారంభిస్తారు. ఎన్నో విజయగాథలు చూసి, అనుభవంతో చెబుతున్నాను. టాటా, బిర్లా వంటి పెద్ద పెద్ద బిలినీయర్లు చిన్నచిన్న జాబ్లతోనే జీవితం ప్రారంభించారు. చిన్న ఉద్యోగమైనా నీలో ఆత్మవిశ్వాసాన్ని నింపుతుంది, ఇది మీకు జీవితంలో మొదటి అడుగు మాత్రమే. ఇందులో నాలుగు వేల ఉద్యోగాలు ఉన్నాయి.. అవి సిద్దిపేట పిల్లలకు రావాలనేది నా ఆలోచన. జాబ్ మేళ ద్వారా జీవితంలో ముందుకు సాగాలి అని హరీశ్రావు పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మొదటి సంవత్సరం 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామని గొప్పలు చెప్పింది. గత ప్రభుత్వంలో నోటిఫికేషన్ వేసినవాటికి సర్టిఫికెట్స్ మాత్రమే ఇచ్చి మేమే ఇచ్చామని చెప్పుకుంటున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతు భరోసా, రుణమాఫీ, తులం బంగారం ఇస్తామని చెప్పి మోసం చేశారు. ఎనుములను నమ్మితే అన్ని ఎగావేతలే అని ప్రజలకు తెల్సిపోయింది. బీఆర్ఎస్ ప్రభుత్వం లో 95 శాతం స్థానికులకే ఉద్యోగాలు ఇచ్చాం. పేదరికం నుండి వచ్చిన సల్మా నేహా అనే మహిళ నాలుగు ఉద్యోగాలు సాధించింది. అడుగు ముందుకు వేయండి మీకు ఎం ఇబ్బంది ఉన్న నేను చూసుకుంటానని హరీశ్రావు భరోసానిచ్చారు.


సూర్య
విజయవాడ
సోమవారం
24 మార్చి 2025


## మైనారిటీలను చెడుగా చూపాలని బీజేపీ వ్యూహం

### వక్ఫ్ బిల్లుపై కాంగ్రెస్ నేత

- వక్ఫ్ బిల్లుతో వారి రాజ్యాంగంపై దాడి
- కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేష్ కీలక వ్యాఖ్యలు

బీజేపీ ప్రభుత్వం తీసుకురాబోతున్న "వక్ఫ్ బిల్లు"పై కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది సామాజిక సామరస్యాన్ని దెబ్బతీస్తుందని, మైనారిటీలను చెడుగా చూపిస్తుందని బీజేపీపై విమర్శలు చేశారు. ముస్లింలు వారి మతపరమైన సంప్రదాయాలను నిర్వహించే హక్కుని కోల్పోవడంతో పాటు వక్ఫ్ పరిపాలనను బలహీన పరచడం వంటి లోపాలు బిల్లులో ఉన్నాయని ఆరోపించారు. తప్పుడు ప్రచారం చేసి, మైనారిటీలను చెడుగా చూపించడమే బీజేపీ వ్యూహమని అన్నారు. వక్ఫ్ బిల్లు రాజ్యాంగంపై దాడిగా అభివర్ణించారు. "వక్ఫ్ సవరణ బిల్లు-2024 అనేది బీజేపీ వ్యూహంలో భాగం. మన ప్రత్యేకమైన బహుళ మత సమాజంలో శతాబ్దాల నాటి సామాజిక సామరస్య బంధాలను దెబ్బతీసేందుకు నిరంతరం ప్రయత్నం చేస్తోంది. తప్పుడు ప్రచారాన్ని వ్యాప్తి చేస్తోంది. పక్షపాతాలను సృష్టిస్తోంది. తద్వారా వారిని చెడుగా చూపించడం, మతంతో సంబంధం లేకుండా పౌరుల సమాన హక్కులను, రక్షణ హామీలను ఇచ్చే రాజ్యాంగాన్ని నీరుగార్చడం" అని జైరాం రమేష్ అన్నారు. ఎన్నికల్లో లాభాల కోసం మన సమాజాన్ని, మైనారిటీ వర్గాల సంప్రదా యాలను, సంస్థల్ని కించపరిచడం బీజేపీ వ్యూహమని అన్నారు. "వక్ఫ్‌లను నిర్వహించడానికి మునుపటి చట్టాల ద్వారా సృష్టించబడిన అన్ని సంస్థల (జాతీయమండలి,రాష్ట్రబోర్డులు,ట్రిబ్యునళ్లు)అధికారాలు కోల్పోయేలా,ఉద్దేశపూర్వకంగా సమాజం తన స్వంత మత సంప్రదాయాలు, వ్యవహారాలను నిర్వహించుకునే హక్కును కోల్పోయేలా చురుకుగా ప్రయత్నిస్తున్నాయి" అని జైరాం రమేష్ అన్నారు. వక్ఫ్ భూముల్ని ఆక్రమించిన వారిని రక్షించడానికి ఇప్పుడు చట్టంలో రక్షణలు ప్రవేశపెడుతున్నారని ఆరోపించారు. "వక్ఫ్ ఆస్తులకు సంబంధించిన వివాదాలకు సంబంధించిన విషయాలపై కలెక్టర్, ఇతర నియమించబడిన రాష్ట్ర ప్రభుత్వ అధికారులకు వాటి రిజిస్ట్రేషన్‌కు సంబంధించిన విస్తృత అధికారాలు ఇవ్వబడ్డాయి. తుది నిర్ణయం తీసుకునే వరకు ఎవరి ఫిర్యాదుపైనా లేదా వక్ఫ్ ఆస్తి ప్రభుత్వ ఆస్తి అనే కేవలం ఆరోపణపైనా రాష్ట్ర ప్రభుత్వాల అధికారులు ఇప్పుడు ఏదైనా వక్ఫ్ గుర్తింపును రద్దు చేసే అధికారాలను కలిగి ఉంటారు" అని ఆరోపించారు.



# హౌతీలపై ఆమెరికా భారీ దాడులు

### మరో యుద్ధం వచ్చినట్లేనా.?

అమెరికా, దాని మిత్ర దేశాలకు చెందిన నౌకలపై దాడులు చేస్తున్న హౌతీ తిరుగుబాటు దారులపై కొన్ని రోజులుగా దాడులు చేస్తున్న అమెరికా తాజాగా.. యెమెన్లోని హొదైదా నగరంలోని విమానాశ్రయంపై దాడులు చేసింది. యెమెన్ ఉత్తర ప్రావిన్స్ సాదాలోని సహార్, కితాఫ్ ప్రాంతలపై అమెకన్ దళాలు బాంబు దాడులు నిర్వహించాయి. సెంట్రల్ ప్రావిన్స్ మారిబ్పై.. ఐదు సార్లు వైమానికి దాడులు చేశాయి. ఓ వైపు వైమానిక దాడుల సమాచారం తెలుస్తుండగానే.. యూఎస్ యుద్ధ విమానాలు ఎల్ హొదైదా ఎయిర్పోర్టుపై దాడులకు దిగాయి. ఈ దాడిలో హౌతీ నావికా దళాల కమాండర్ మన్సూర్ అల్-సాది గాయపడినట్లుగా సమాచారం అందింది. అలాగే.. ఆల్-కథిబ్ ప్రాంతంలోని నావికా స్థావరాన్ని లక్ష్యంగా చేసుకుని ఈ దాడులు జరిగాయని సంబంధిత వర్గాలు వెల్లడించాయి. ఈ ప్రాంతంలోని ఉద్రిక్తతల నేపథ్యంలో హౌతీ తిరుగుబాటుదారుల నుంచి ఎదురయ్యే ప్రతిఘటనను తట్టుకునేందుకు పశ్చిమాసియాకు రెండవ విమాన వాహక నౌకను అమెరికా పంపుతోంది. అదనంగా, ప్రస్తుతం ఎర్ర సముద్రంలో పనిచేస్తున్న USS హ్యారీ ఎస్ ట్రూమాన్ క్యారియర్ స్ట్రైక్ గ్రూప్ను మరో నెల రోజుల పాటు అక్కడే మోహరించాల్సిందిగా.. అమెరికా రక్షణ కార్యదర్శి పీట్ హెగ్సేత్ ఆదేశించారు. రాబోయే వారాల్లో USS కార్ల్ విన్సన్, దానితో పాటు వచ్చే డిస్ట్రాయర్లు ఎస్కార్టుగా ఈ ప్రాంతంలో రక్షణ బాధ్యతలు నిర్వహిస్తాయని అమెరికా అధికారులు వెల్లడించారు. ప్రస్తుతం.. విమాన వాహక నౌక కార్ల్ విన్సన్ జపాన్, దక్షిణ కొరియన్లతో కలిసి తూర్పు చైనా సముద్రంలో యుద్ధ విన్యాసాలు నిర్వహిస్తోంది. ఎర్ర సముద్రంలో వాణిజ్య నౌకలపై దాడులను ముగించే వరకు హౌతీ తిరుగుబాటు దారులపై దాడులు కొనసాగుతాయని ట్రంప్ యంత్రాంగం స్పషం చేసింది. మార్చి 15న, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ యెమెన్లోని హౌతీ ఉగ్రవాదులపై నిర్ణయాత్మకమైన, శక్తివంతమైన సైనిక చర్య ప్రారంభించాలని అమెరికా సైన్యాన్ని ఆదేశించారు. మాజీ అమెరికా అధ్యక్షుడు జో బిడెన్ వారిపై ఉదాసీనంగా ఉన్నందునే హౌతీలు అమెరికాపై దాడి చేస్తూనే ఉన్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేసారు. హౌతీలను పూర్తిగా నిర్మూలించాలిస్తామని అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించారు. వారు చేసేది న్యాయమైన పోరాటం కాదని, వారి లక్ష్యం ఎప్పటికీ నెరవేరదని ట్రంప్ తెలిపారు. ఈ నేపథ్యంల్లో.. హౌతీ కీలక నాయకులు, క్షిపణి నిల్వ సౌకర్యాలను లక్ష్యంగా చేసుకుని..యెమెన్లోని 30 కి పైగా లక్ష్యాలపై అమెరికా యుద్ధ విమానాలు, నౌకలు భారీ ఎత్తున దాడులు



నిర్వహించాయి. బుధవారం నాడు పశ్చిమ ప్రావిన్స్ అల్-జాఫ్ను, గురువారం తెల్లవారుజామున హొదిదా, సాదాలో అమెరికా దళాలు దాడులు నిర్వహించాయి. యెమెన్లో ఇరాన్ మద్దతుగల హౌతీలపై తమ దళాలు 24/7 నిఘా కొనసాగిస్తాయని యుఎస్ సెంట్రల్ కమాండ్ స్పష్టం చేసింది. కాగా.. 2023 నుంచి హౌతీ ఉగ్రవాదులు USS యుద్ధనౌకలపై 170 సార్లు, వాణిజ్య నౌకలపై 145 సార్లు క్షిపణులు, వన్-వే అటాక్ డ్రోన్లను ప్రయోగించారు. యెమెన్లో హౌతీ తిరుగుబాటుదారులకు వ్యతిరేకంగా పెంటగాన్ సైనిక చర్యపై జాయింట్ స్టాఫ్ ఆపరేషన్స్ డైరెక్టర్ ఎయిర్ ఫోర్స్ లెఫ్టినెంట్ జనరల్ అలెక్సస్ గ్రిన్కెవిచ్ స్పందించారు. యెమెన్‌లోని 30కిపైగా లక్ష్యాలపై దాడులు నిర్వహించగా.. అలాగే.. ఉగ్రవాద శిక్షణా ప్రదేశాలు, మానవరహిత వైమానిక వాహన మౌలిక సదుపాయాలు, ఆయుధాల తయారీ సామర్థ్యాలు, ఆయుధాల నిల్వ సౌకర్యాలపై దాడులు చేస్తున్నట్లు గ్రిన్కెవిచ్ తెలిపారు.

## నేటి నుంచి పార్లమెంట్‌లో అరకు కాఫీ స్టాళ్లు

### ఇప్పటికే 2 కాఫీ స్టాళ్ల ఏర్పాటుకు స్పీకర్ ఓం బిర్లా అనుమతి



దిల్లీ: పార్లమెంట్ ప్రాంగణంలో 2 కాఫీ స్టాళ్ల ఏర్పాటుకు స్పీకర్ ఓం బిర్లా అనుమతి ఇచ్చారు. అరకు కాఫీకి విస్తృత ప్రచారం కల్పించేందుకు ఆయన అవకాశం కల్పించారు. సంగం 1,2 కోర్టు యార్డ్ వద్ద స్టాళ్ల ఏర్పాటుకు స్పీకర్ అనుమతించారు. ఆయన ఆదేశాలతో రెండు స్టాళ్లను ఏర్పాటు చేసుకోవాలని లోక్‌సభ భవనాల డైరెక్టర్ కుల్ మోహన్ సింగ్ అరోరా ఉత్తర్వులు జారీ చేశారు. ఈ విషయంపై గిరిజన కోఆపరేటివ్ సొసైటీ అధికారులు ఇప్పటికే దిల్లీ వెళ్లారు. నేటి సాయంత్రం ఏపీ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి దేశ రాజధానికి వెళ్లనున్నారు. సోమవారం నుంచి మార్చి 28 వరకు వీటి ఏర్పాటుకు అవకాశం కల్పించారు.

## భారత అంతర్జాతీయ సరిహద్దులపై ఏఐ ఆధారిత నిఘా



దిల్లీ: అంతర్జాతీయ సరిహద్దుల వద్ద భద్రతను నిర్వహించడానికి అస్సాంలోని గువాహటి ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ పరిశోధకులు అధునాతన రోబోలను అభివృద్ధి చేశారని అధికారులు వెల్లడించారు. అత్యంత సవాళ్లతో కూడిన అంతర్జాతీయ సరిహద్దులను నిరంతరం పర్యవేక్షించడానికి ఈ ఏఐ ఆధారిత నిఘాతో ప్రయోజనం ఉంటుందని తెలిపారు. ఐఐటీ గువాహటిలోని డీప్ స్పాటియో రోబోటిక్ లాబొరేటరీ ప్రైవేట్ లిమిటెడ్ అనే స్టార్టప్ అభివృద్ధి చేసిన ఈ రోబోలు రక్షణ పరిశోధన, అభివృద్ధి సంస్థ నుంచి గుర్తింపు పొందినట్లు తెలుస్తోంది. భారత సైన్యం ఇప్పటికే ఈ నిఘా వ్యవస్థ కోసం ఫీల్డ్ ట్రయల్స్ నిర్వహిస్తున్నట్లు అధికారులు పేర్కొన్నారు.

డీఎస్ఆర్ఎల్ సీఈఓ అర్నబ్ కుమార్ బర్మాన్ మాట్లాడుతూ.. మనుషుల గస్తీపై ఆధారపడే సంప్రదాయ భద్రతా చర్యలకు భిన్నంగా ఈ రోబోలు స్వయంప్రతిపత్తి వ్యవస్థను కలిగి ఉంటాయన్నారు. ఇవి అన్ని వాతావరణ పరిస్థితుల్లో సమర్థవంతంగా పని చేస్తాయని తెలిపారు. "నావిగేషన్, AI-ఆధారిత నిఘాతో కూడిన ఈ వ్యవస్థ సరిహద్దు రక్షణ, కీలకమైన మౌలిక సదుపాయాల నిఘా, వ్యూహాత్మక రక్షణ విషయాల్లో ఓ విప్లవాత్మక మార్పుకానుంది. జాతీయ, అంతర్జాతీయ భద్రత విషయంలో ఎదురవుతున్న సవాళ్లను తట్టుకోవడానికి ఏఐ ఆధారిత అత్యాధునిక నిఘా పరికరాలను అభివృద్ధి చేయాలనేదే మా లక్ష్యం" అని పేర్కొన్నారు.

దుండగులు అంతర్జాతీయ సరిహద్దుల్లో డ్రోన్‌లను పంపడం, చొరబాట్లకు ప్రయత్నించడం వంటివి చేస్తే ఈ రోబోల సెన్సర్లు వెంటనే గుర్తించి అలర్ట్ చేస్తాయని అన్నారు. ఈ విధంగా రక్షణ జాతీయ భద్రతను బలోపేతం చేసే మరిన్ని ఆవిష్కరణలు చేయడానికి నిరంతరం కృషి చేస్తున్నామన్నారు.

## లద్దాఖ్‌లో చైనా కౌంటీలు.. సరిహద్దు వివాదంలో కొత్త మలుపు

- ఇటీవలే లద్దాఖ్‌లో ఇరు దేశాలు సైన్యాన్ని ఉప సంహారణలు
- ఉద్రిక్తతలు తొలగిపోతున్న పసమయంలో కొత్త కుట్రలు
- తాజా పరిస్థితులపై భారత్ ఆగ్రహం!




న్యూఢిల్లీ : భారత్-చైనా సరిహద్దు వివాదం పరిష్కారానికి చర్చలు జరుగుతున్న వేళ, చైనా మరోసారి రెచ్చగొట్టే చర్యలకు పాల్పడింది. లద్దాఖ్ భూభాగంలోని కొంత ప్రాంతంలో రెండు కొత్త కౌంటీలుహెఆన్, హెకాంగ్‌ఏర్పాటు చేస్తున్నట్లు 2024 డిసెంబర్ 27న చైనా ప్రకటించింది. ఈ కౌంటీలు జిన్ జియాంగ్‌లోని హొటన్ ప్రిఫెక్చర్‌లో ఉన్నప్పటికీ, వీటిలో కొంత భాగం భారత్ లద్దాఖ్‌లోని అక్సాయ్ చిన్లోకి చొచ్చుకొస్తుందని కేంద్రం ఆరోపిస్తోంది.

దీనిపై భారత్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసి, ఈ దురాక్రమణను ఎన్నటికీ సహించబోమని స్పష్టం చేసింది.

**పార్లమెంట్‌లో ప్రకటన..**

విదేశాంగ శాఖ సహాయ మంత్రి కీర్తివర్ధన్ సింగ్ పార్లమెంట్‌లో ఇలా వెల్లడించారు: "చైనా కౌంటీల ఏర్పాటు మా దృష్టికి వచ్చింది. ఈ కౌంటీల్లో కొన్ని భాగాలు లద్దాఖ్ పరిధిలోని భారత భూభాగంలోకి వస్తాయి. ఈ అక్రమ ఆక్రమణను మేం ఎప్పుడూ అంగీకరించలేదు. భారత సార్వభౌమత్వంపై మా స్థిరమైన వైఖరిని ఈ చర్యలు మార్చలేవు, చైనా బలవంతపు ఆక్రమణకు చట్టబద్ధతనూ ఇవ్వలేవు."

ఈ విషయంలో భారత్ దౌత్య మార్గాల ద్వారా నిరసన తెలిపినట్లు ఆయన తెలిపారు. చైనా ఈ కౌంటీలతో పాటు సరిహద్దు ప్రాంతాల్లో అభివృద్ధి ప్రాజెక్టులను కూడా చేపడుతోందని, దీనిపై తమకు సమాచారం ఉందని విదేశాంగ శాఖ వెల్లడించింది. అక్సాయ్ చిన్ను 1962 నుంచి చైనా నియంత్రిస్తున్నప్పటికీ, భారత్ దానిని తన భూభాగంగా భావిస్తుంది. ఈ కొత్త చర్యలు సరిహద్దు ఉద్రిక్తతలను మరింత పెంచే అవకాశం ఉంది.


**భారత్ కూడా..**

చైనా చర్యలకు ప్రతిస్పందనగా, భారత్ సరిహద్దు మౌలిక సదుపాయాలపై దష్టి సారించింది. "గత దశాబ్దంలో సరిహద్దు అవసరాల కోసం బడ్జెట్ ను పెంచాం. సరిహద్దు రహదారుల సంస్థకు మూడు రెట్లు అధిక నిధులు, సొరంగాలు, వంతెనల నిర్మాణం చేపట్టాం," అని కీర్తివర్ధన్ సింగ్ వివరించారు. 2020 గల్వాన్ ఘర్షణల తర్వాత ఉద్విగ్నంగా ఉన్న సంబంధాల నేపథ్యంలో, చైనా ఈ చర్యలు సరిహద్దు వివాదాన్ని మరింత సంక్లిష్టం చేస్తున్నాయి.

## అమెరికాలో రెండు గ్రూప్‌ల మధ్య కాల్పులు

### న్యూమెక్సికోలో ఘటన - ముగ్గురు మృతి

వాషింగ్టన్:అమెరికాలో మరోసారి కాల్పుల మోత మోగింది. న్యూ మెక్సికోలోని లాస్ క్రూసెజ్‌లో శక్రవారం రాత్రి రెండు గ్రూప్‌ల మధ్య



కాల్పులు చోటుచేసుకు న్నాయి. ఈ ఘటనలో ముగ్గురు మృతి చెందగా, 15 మంది గాయపడ్డారు. స్థానిక కాలమానం ప్రకారం ఈ ఘటన రాత్రి 10 గంటలకు జరిగింది. మృతుల్లో ఇద్దరు టీనేజర్లు ఉన్నారు. గాయపడ్డ వారిలో అంతా 16 నుంచి 36 ఏళ్ల వయసు మధ్యలోనే ఉంటారని పోలీసులు తెలిపారు. గాయపడిని వారిని ఆసుపత్రు లకు తరలించారు. అనుమతి లేని ఓ కారు ప్రదర్శన సందర్భంగా రెండు గ్రూప్‌ల మధ్య ఈ కాల్పులు జరిగినట్లు లాస్ క్రూస్ పోలీస్ చీఫ్ జెరేమీ స్టోరీ పేర్కొన్నారు. సమచారం అందుకున్న వెంటనే ఘటనాస్థలికి చేరుకొని సహాయ చర్యలు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.

## వాణిజ్య ఒప్పందాలు ఓ వాస్తవం.. భారత్ ప్రయోజనాలే ముందు: జైశంకర్

వాణిజ్య ఒప్పందాలకు ప్రస్తుత కాలంలో అత్యంత ప్రాధాన్యం ఉందని విదేశాంగశాఖ మంత్రి ఎస్ జైశంకర్ పేర్కొన్నారు. ఓ మీడియా సంస్థ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. "అంతర్జాతీయ ఆర్థిక సంబంధాల్లో వాణిజ్య ఒప్పందాలు అత్యంత కీలకమైనవి. ప్రస్తుత కాలంలో వీటి ప్రాధాన్యం బాగా పెరిగిపోయింది. ఈ వాస్తవాన్ని భారత్ గుర్తించాలి. ప్రస్తుతం మనం మూడు అత్యంత కీలక వాణిజ్య ఒప్పందాలపై చర్చలు జరుపుతున్నాం. ఐరోపా సమాఖ్య, యూకేతో ఎఫ్‌టీఏ, అమెరికాతో ద్వైపాక్షిక ఒప్పందంపై చర్చలు జరుపుతున్నాం. ఈ వారమే న్యూజిలాండ్‌తో కూడా వాణిజ్య ఒప్పందంపై చర్చలను ప్రారంభించాము. మరికొన్ని కూడా ప్రాసెస్‌లో ఉన్నాయి" అని కేంద్ర మంత్రి పేర్కొన్నారు. అలాంటి ప్రయత్నాలను మనం అభినందించాలని జైశంకర్ పేర్కొన్నారు. ఈ క్రమంలో వాటి నుంచి వచ్చే లాభాలను జాగ్రత్తగా బేరీజు వేసుకోవాల్సి ఉంటుందని తెలిపారు. చర్యలు తీసుకోవడం.. తీసుకోకపోవడంలో ప్రయోజనాలను లెక్కలేసుకోవాలన్నారు. సున్నితమైన టెక్నాలజీ విషయంలో అటువంటి ఒప్పందాలతో ఇరు పక్షాలకు ప్రయోజనాలు లభించే అవకాశం ఉందని చెప్పారు.

భారత్ ప్రయోజనాలకే తొలి ప్రాధాన్యం అనే విధానానికి ఇక నుంచి



అనుసరిస్తామని జైశంకర్ వెల్లడించారు. గతంలో చాలా వరకు ఆసియాన్ దేశాలతోనే స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలు చేసుకొన్నట్లు వెల్లడించారు. ఈ దేశాలతో వాణిజ్యం పోటాపోటీగా జరిగిందని.. కానీ, గల్ఫ్, పశ్చిమ దేశాలతో చేసుకొన్న ఒప్పందాల్లో మాత్రం మిగులు సాధించినట్లు వెల్లడించారు. ప్రతీకార సుంకాల అమలుకు డెడ్‌లైన్ దగ్గరపడేకొద్దీ భారత ప్రభుత్వం వాణిజ్య ఒప్పందంపై చర్చలను వేగవంతం చేస్తోంది.

## రాష్టానికి కాక.. పార్టీకే అన్నామలై విధేయత: డీకే శివకుమార్



తమిళనాడు: నియోజకవర్గాల పునర్విభజనపై తమిళనాడు సీఎం ఎంకే. స్టాలిన్ అధ్యక్షతన జరిగిన జాయింట్ యాక్షన్‌కమిటీ సమావేశంపై భాజపా రాష్ట్ర అధ్యక్షుడు అన్నామలై చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదం అయ్యాయి. వీటిపై కర్ణాటక ఉపముఖ్యమంత్రి డీకే శివకుమార్ స్పందించారు. అన్నామలై రాష్టానికి కాకుండా పార్టీకి విధేయతగా ఉన్నారని విమర్శించారు. ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. జేఏసీ సమావేశం సమయంలో పార్టీ నేతలతో కలిసి అన్నామలై నిరసన చేశారు. ఆ సమయంలో కేరళ, కర్ణాటక రాష్ట్రాలను ఉద్దేశిస్తూ ఆరోపణలు చేశారు. వీటిపై తాజాగా శివకుమార్ స్పందించారు. 'అన్నామలైకి రాష్ట్ర విషయాల కంటే.. ప్రధాని మోదీ, హోంమంత్రి అమిత్‌షాలు దేశానికి ఏం చెబుతున్నారనేదే ముఖ్యం. ఆయనకు ఏదీ తెలియదు. అన్నామలై రాష్టానికి కాకుండా పార్టీకి విధేయత చూపుతున్నారు' అని ఆయన విమర్శించారు. ఇక జేఏసీ సమావేశంలో పార్లమెంటు స్థానాలు తగ్గించడం ద్వారా రాష్ట్ర ప్రాతినిధ్యాన్ని కుదించేందుకు అనుమతిస్తే.. మాతృదేశంలోనే రాజకీయ అధికారంలేని పౌరులుగా మారిపోతామని స్టాలిన్ పేర్కొన్నారు. ఈ పోరాటం పునర్విభజనకు వ్యతిరేకం కాదని, న్యాయంగా నియోజకవర్గాల పునర్విభజన జరగాలని కోరుకుంటున్నామని వెల్లడించారు. ఈ సందర్భంగా 'న్యాయమైన నియోజకవర్గాల పునర్విభజన కోసం ఉమ్మడి కార్యాచరణ కమిటీ'ని ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు.

## ప్రజలు నమ్మకాన్ని కోల్పోయిన ఈసీ

### అదొక విఫల సంస్థ అంటూ ...
### ఎలక్షన్ కమిషన్పై కపిల్ సిబాల్ హార్డ్ కామెంట్స్



న్యూఢిల్లీ : ఎన్నికల సంఘాన్ని ఓ పనికిరాని, విఫలమైన సంస్థగా రాజ్యసభ సభ్యుడు కపిల్ సిబాల్ అభివర్ణించారు. ఈసీ తన రాజ్యాంగపరమైన బాధ్యతలను సరిగా నిర్వహించడం లేదని దుయ్యబట్టారు. అందువల్లే ఎక్కువ మంది ప్రజల నమ్మకాన్ని ఎన్నికల సంఘం కోల్పోయిందని అన్నారు. ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న కపిల్ ఎన్నికల సంఘంపై నమ్మకాన్ని ఎంత త్వరగా పునరుద్ధరించగలిగితే, అంత త్వరగా ప్రజాస్వామ్యాన్ని కాపాడే అవకాశం ఉందన్నారు.

ఓటర్ల జాబితా అవకతవకలపై కాంగ్రెస్, తృణముల్ కాంగ్రెస్ పార్టీ ఆరోపణలు చేసిన నేపథ్యంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఈవీఎంలతో పాటు ఎన్నికల ప్రక్రియ కలుషితమైందని, అలాగే మరికొన్ని తీవ్రమైన సమస్యలు ఉన్నాయని ప్రతిపక్షాలకు సూచించారు.

## నోట్ల కట్టల ఆరోపణలు నిరాధారం.. జస్టిస్ యశ్వంత్ వర్మ



న్యూఢిల్లీ: అగ్నిప్రమాదం సందర్భంగా తన ఇంట్లో నోట్ల కట్టలు దొరికాయన్న ఆరోపణలు పూర్తిగా నిరాధారమని ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ యశ్వంత్ వర్మ వివరణ ఇచ్చారు. ఈ మేరకు ఢిల్లీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి దేవేంద్ర కుమార్ ఉపాధ్యాయకు ఆయన సుదీర్ఘ లేఖ రాశారు. తనకు, తన కుటుంబానికి ఆ నగదుతో ఎలాంటి సంబంధం లేదని, తమపై వచ్చిన ఆరోపణలు పూర్తిగా నిరాధారమని, అర్ధరహితమని తెలిపారు. "స్టోర్ రూంలో నేను కానీ, నా కుటుంబ సభ్యులు కానీ ఎలాంటి నగదు ఉంచలేదు. మాకు చెందిన నగదు దొరికిందన్న ఆరోపణల్లో వాస్తవం లేదు" అని యశ్వంత్ వర్మ తెలిపారు. కాలిన నోట్ల కట్టలు కనిపించాయంటూ చెబుతున్న విజువల్స్ తనపై బురదజల్లి, తన ప్రతిష్టను భంగపరచేందుకు జరిగిన కుట్రగా కనిపిస్తోందన్నారు. వీడియోలోని కంటెంట్ చూసి తాను దిగ్భ్రాంతికి గురయ్యానని అన్నారు. ప్రమాద స్థలిలో కనిపించినట్టు చెబుతున్న కాలిన నోట్ల కట్టలను తాను ఎప్పుడూ చుడలేదని అన్నారు. తన ఆర్థిక లావాదేవీలన్నీ బ్యాంకులు, యూపీఏ అప్లికేషన్లు, కార్డుల ద్వారానే జరిగాయన్నారు. కాలిన నోట్లుగా చెబుతున్న కరెన్సీని తాము ఎప్పుడూ చూడనే లేదని జస్టిస్ వర్మ వివరణ ఇచ్చారు. అగ్నిప్రమాదం జరిగిందని చెబుతున్న స్టోర్‌రూమ్‌లో పాడైపోయిన ఫర్నిచర్లు, బాటిల్లు, వాడిన కార్పెట్లు వంటివి మాత్రమే ఉంచేవాళ్లమని, మెయిన్ రెసిడెన్స్‌కు ఎలాంటి అనుసంధానం లేదని, కచ్చితంగా అది తన ఇంట్లో రూమ్ కాదని ఆయన తెలిపారు.


మంటలను ఆర్పే సమయంలో తన కుటుంబ సభ్యులు, సిబ్బందిని భద్రతా కారణాలతో దూరంగా ఉండమని చెప్పారని, మంటలు చల్లార్చిన తర్వాత కూడా తమ సిబ్బంది, కుటుంబ సభ్యులకు అక్కడ ఎలాంటి కరెన్సీ కనిపించలేదని వర్మ తెలిపారు. స్టాఫ్ కార్వర్స్ సమీపంలో కానీ, ఔట్ హౌస్ సమీపంలో కానీ బహిరంగంగా నగదు నిల్వ చేయాలనే ఆలోచన నమ్మశక్యం కాదని అన్నారు. కాలిన కరెన్సీ బస్తాలను తమకు చూపించడం కానీ, ఇవ్వడం కానీ జరగలేదన్నారు. కరెన్సీకి సంబంధించిన ఆధారాలు కూడా లేవన్నారు. ఒక న్యాయమూర్తి జీవితంలో వ్యక్తిత్వం, ప్రతిష్ట చాలా ముఖ్యమని, తన ప్రతిష్టకు భంగం కలిగించేలా ఆరోపణలు ఉన్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

కాగా, జస్టిస్ యశ్వంత్ వర్మ వ్యవహారంపై విచారణ జరిపాలని సీజేఐ సంజీవ్ ఖన్నా నిర్ణయించారు. ఇందుకోసం మూడు రాష్ట్రాల హైకోర్టు న్యాయమూర్తులతో త్రిసభ్య సంఘాన్ని ఏర్పాటు చేశారు.

ప్రస్తుతం కేసుల విచారణ పరంగా జస్టిస్ యశ్వంత్ వర్మకు ఎలాంటి బాధ్యతలు అప్పగించవద్దని హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిని సీజేఐ ఆదేశించారు.

# ఇవాంకా.. మజాకా..

### బరిలో దిగితే ప్రత్యర్థి చిత్తే!

వాషింగ్టన్: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కూతురు ఇవాంక ట్రంప్. అందమైన ఇంవాంక మార్షల్ ఆర్ట్స్ నిపుణురాలు. అందంతో ఆకట్టుకునే ఇవాంకలో ఈకోణం ఉందని చాలా మందికి తెలియదు. తాజాగా ఆమె మార్షల్ ఆర్ట్స్‌లో సంత్తా చాటింది. ప్రత్యర్థిని మట్టికరిపించి అభిమానుల మనసు గెలుచుకుంది. బ్రెజిలియన్ జియు-జిట్సు ) అనే మార్షల్ ఆర్ట్తో తన నైపుణ్యంతో అందరి దృష్టిని ఆకర్షించింది. సోషల్ మీడియాలో వైరల్ అయిన వీడియోలు ఆమె శిక్షణలో ప్రత్యర్థిని సమర్థవంతంగా ఓడించిన దృశ్యాలను చూపించాయి. ఈ క్రీడలో ఆమె సాధించిన బ్లూ బెల్ట్ హొదా ఆమె నిబద్ధతకు నిదర్శనం.

**శిక్షణ ప్రారంభం..:** మయామి లోని వాలెంటే బ్రదర్స్ స్టూడియోలో ఇవాంక ఈ శిక్షణను ప్రారంభించింది. ఆమె కుమార్తె అరబెల్లా స్వీయ రక్షణ నేర్చుకోవాలనే ఉద్దేశంతో మొదలైన ఈ ప్రయాణంలో, ఆమె భర్త జారెడ్ కుష్నర్, ఇద్దరు కుమారులు కూడా చేరారు. జియు-జిట్సు ఆమె కుటుంబానికి ఒక బంధన శక్తిగా మారింది. 2025 మార్చి 22న జరిగిన శిక్షణ సెషన్ లో ఆమె తన శిక్షకుడిని మట్టిలో పడగొట్టడం, కత్తి దాడిని ఎదుర్కోవడం వంటి రక్షణాత్మక టెక్నిక్లను ప్రదర్శించింది.

**సోషల్ మీడియాలో వైరల్..:** వాలెంటే బ్రదర్స్ ఈ వీడియోను షేర్ చేస్తూ, 'జియు-జిట్సు కేవలం ఒక మార్షల్ ఆర్ట్ కాదు. ఇది శారీరక ఆత్మవిశ్వాసం, మానసిక స్పష్టత, భావోద్వేగ సమతుల్యతను అందిస్తుంది' అని వ్యాఖ్యానించారు. ఇవాంక ఈ క్రీడను 'మూవింగ్ మెడిటేషన్'గా అభివర్ణించింది, ఇది శారీరక కదలికలతో పాటు తాత్విక లోతును కలిగి ఉందని చెప్పింది. ఈ శిక్షణలో ఆమె ప్రత్యర్థిని ఓడించడం అక్షరార్థ పోటీ కంటే, రక్షణాత్మక నైపుణ్యాల ప్రదర్శనగా భావించాలి. ఇవాంక జియు-జిట్సులో చూపిన పట్టుదల ఆమె రాజకీయాల నుంచి దూరంగా ఉంటూ, వ్యక్తిగత జీవితంలో కొత్త ఆసక్తులను అన్వేషిస్తున్న సమయంలో వచ్చింది. ఈ వీడియోలు ఆమె శారీరక దృఢత్వాన్ని, మానసిక దృఢత్వాన్ని ప్రతిబింబిస్తాయి. ఆమె నైపుణ్యం అభిమానులను ఆకట్టుకుంది, జియు-జిట్సు యొక్క ఆకర్షణను మరింత పెంచింది.

## మావోయిస్టుల ఏరివేత వేళ.. పెరిగిన మందుపాతరల ముప్పు!

యాంటీ నక్సల్స్ ఆపరేషన్ల వేళ భద్రతాబలగాలకు మందుపాతర(ఐఈడీ)లు సవాల్‌గా మారుతున్నాయి. మావోయిస్టుల ఏరివేతే లక్ష్యంగా భద్రతాబలగాలు దూకుడు ప్రదర్శిస్తున్నాయి. వచ్చే ఏడాది మార్చికల్లా నక్సల్స్ రహిత దేశంగా మార్చుతామన్న కేంద్ర ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా క్షేత్రస్థాయిలో తమ ఆపరేషన్‌లను తీవ్రతరం చేశాయి. గత మూడు నెలల వ్యవధిలోనే దాదాపు 120 మంది మావోయిస్టులు మృతి చెందారు. అయితే, యాంటీ నక్సల్స్ ఆపరేషన్ల వేళ రక్షణ దళాలకు మందుపాతర(ఐఈడీ)లు సవాల్‌గా మారుతున్నాయి. ఇటీవల కాలంలో ఛత్తీస్‌గఢ్, ఝార?ండ్‌లలో ఐఈడీ పేలుళ్లు, స్వాధీనం ఘటనలు పెరిగాయి. మరోవైపు సిగ్నల్స్ ద్వారా దూరం నుంచి పేల్చగల ఆర్‌సీఐఈడీ (రిమోట్ కంట్రోల్డ్ ఐఈడీ)లూ లభ్యమవుతుండటం కలవరం రేపుతోంది.

అధికారిక గణాంకాల ప్రకారం గతేడాది ఛత్తీస్‌గఢ్‌లో మందుపాతరలకు సంబంధించి 78 పేలుళ్లు, స్వాధీనం ఘటనలు నమోదయ్యాయి. ఈ ఏడాదిలో మార్చి మధ్య నాటికే ఈ సంఖ్య 100 దాటింది. 2020-22లో సెక్యూరిటీ క్యాంపులకు 3-7 కిలోమీటర్ల పరిధిలో ఐఈడీలు లభ్యమయ్యేవని, 2023-24 మధ్యకాలంలో అవి మూడు కిలోమీటర్లలోపే వెలుగుచూస్తున్నట్లు ఓ నివేదికలో వెల్లడైంది. 2020-21తో పోలిస్తే 2022-24లో ఈ తరహా ఘటనలు 25 శాతం పెరిగాయని తేలింది. గత ఏడాది కాలంలో ఛత్తీస్‌గఢ్, ఝార?ండ్‌లలోని నక్సల్స్ ప్రభావిత ప్రాంతాల్లో 70కుపైగా కొత్త ఫార్వర్డ్ ఆపరేటింగ్ బేస్ (ఎఫ్‌వోబీ)లు ఏర్పాటయ్యాయి. వీటి సంఖ్య పెరిగిన కొద్దీ ఐఈడీ ఘటనలూ పెరుగుతున్నట్లు ఓ అధికారి వెల్లడించారు.

**ఆర్‌సీఐఈడీల ముప్పు..!**

ఇటీవల కాలంలో 'ఆర్‌సీఐఈడీ'ల ముప్పు ఆందోళనకరంగా మారింది. గతవారం ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపుర్ జిల్లాలో సీఆర్పీఎఫ్ క్యాంప్ సమీపంలో 5 కిలోల పేలుడు పదార్థం వెలుగుచూడటం కలకలం రేపింది. బాంబు వద్ద రెండు ఖాళీ గాజు సీసాలతోపాటు దూరం నుంచి పేల్చేందుకు వీలుగా సమీపంలోని ఓ చెట్టు కింద వైర్‌తో అనుసంధానమై ఉన్న చిన్న యాంటెన్నా కూడా లభ్యమైంది. ఈ ఏడాది జనవరిలో బీజాపుర్ జిల్లాలోనే ఓ వంతెన కింద తొలిసారి ఈ తరహా ఐఈడీని సీఆర్పీఎఫ్ స్వాధీనం చేసుకుంది. ఆర్‌సీఐఈడీల వాడకం పెరిగే అవకాశం ఉందని అధికారులు అంచనా వేశారు. సాధారణ మందుపాతరలతో పోలిస్తే.. దూరం నుంచి వీటిని పేల్చే వీలుండటంతో మరింత ప్రమాదకరమని హెచ్చరించారు.

**రక్షణ దళాలకు "హై అలర్ట్"**

మావోయిస్టుల టీసీవోసీ (టాక్టికల్ కౌంటర్ అఫెన్సివ్ క్యాంపెయిన్) సమీపి



స్తున్న నేపథ్యంలో.. ఛత్తీస్‌గఢ్, ఝార?ండ్‌లలో ఐఈడీ దాడుల విషయంలో రక్షణ దళాలకు "హై అలర్ట్" జారీ చేసినట్లు ఓ అధికారి తెలిపారు. వేసవిలో అడవి పరిస్థితులను అనుకూలంగా మలచుకుని భద్రతాదళాలపై దాడులు చేసేందుకు మావోయిస్టులు టీసీవోసీ చేపడతారు. "మావోయిస్టులను నిర్మూలించాలన్న టార్గెట్‌కు అనుగుణంగా బలగాలు పనిచేస్తున్నాయి. ముఖ్యంగా బస్తర్‌లోని మారుమూల ప్రాంతాలకూ చొచ్చుకెళ్తున్నాయి. కొత్త క్యాంపులు ఏర్పాటు చేస్తున్నాయి. మరోవైపు.. ఆయుధాల కొరతతో మావోయిస్టులు ప్రత్యక్ష దాడులకు వెనుకంజ వేస్తున్నారు. బలగాలకు భారీ నష్టం చేకూర్చే లక్ష్యంతో మందుపాతరల మార్గాన్ని ఎంచుకుంటున్నారు" అని ఓ అధికారి తెలిపారు.



# లెక్స్ ఫ్రిడ్ మ్యాన్ పోడ్ కాస్ట్

# ఇక 10 భాషలలో

## రెండవ మ్యాన్ పోడ్ లో ప్రధాని మోడీ ఆసక్తికర సంభాషణలు

## అనువాదాలను పోస్టు చేసిన పబ్లిక్ బ్రాడ్ కాస్టర్ దూరదర్శన్

**ఆదివారం విడుదలైన లెక్స్ ఫ్రిడ్ మ్యాన్ పోడ్ కాస్ట్ లో ప్రధాని నరేంద్ర మోడీ కనిపించారు. దాదాపు మూడు గంటలపాటు జరిగిన సం భాషణలో ప్రధాని మోదీ తన బాల్యం, వ్యక్తిగత క్రమశిక్షణ, దౌత్యం, నాయకత్వం మరియు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరియు రష్యా కౌంటర్ వ్లాదిమిర్ పుతిన్ తో సహా ప్రపంచ నాయకులతో తన సంబంధాల గురించి మాట్లాడారు. మోడీతో కలిసి లెక్స్ ఫ్రిడ్ మాన్ పాడ్ కాస్ట్ లో జెరోధా సహ వ్యవస్థాపకుడు నిఖిల్ కామత్ తో చర్చించారు. ఆదివారం నాటి లెక్స్ ఫ్రిడ్మ్యాన్ రెండవ పోడ్ కాస్ట్ గురించి మరిన్ని వివరాలలోకి వెళితే**

అమెరికన్ పరిశోధకుడు మరియు పోడ్ కాస్టర్ లెక్స్ ఫ్రిడ్ మాన్ తో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పాడ్ క్యాస్ట్ ఎపిసోడ్ ఇప్పుడు 10 కంటే ఎక్కువ భాషలలో అందుబాటులో ఉందని, దానిని వినమని ప్రజలను ప్రోత్సహిస్తూ ప్రధాని ఆదివారం అన్నారు. " ఇటీవలి పాడ్ క్యాస్ట్ ఇప్పుడు బహుళ భాషల్లో అందుబాటులో ఉంది! ఇది సంభాషణను విస్తృత ప్రేక్షకులకు అందుబాటు లోకి తీసుకురావడానికి ఉద్దేశించబడింది. ఈ అనువాదాలను పబ్లిక్ బ్రాడ్కాస్టర్ దూరదర్శన్ వారి బహుళ ప్రాంతీయ భాషా ఛానెల్ లలో పోస్ట్ చేసింది. ఎపిసోడ్ ఇప్పుడు గుజరాతీ, తెలుగు, పంజాబీ, బెంగాలీ, కన్నడ, మరాఠీ, అస్సామీ, ఒడియా, తమిళం మరియు మలయాళంలో అందుబాటు లో ఉన్నాయి.పాడ్ కాస్ట్ మార్చి 16న యూట్యూబ్ లో అప్ లోడ్ చేయబడింది, దీనిలో మోడీ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ , క్రికెట్, ఫుట్బాల్, చైనా, యుఎస్ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, పాకిస్తాన్ మరియు అతని ప్రారంభ జీవితం వంటి వివిధ సమస్యలపై మాట్లాడారు. 2014 లోక్సభ ఎన్నికలకు ముందు 2013లో భారతీయ జనతా పార్టీ (బిజెపి) తనను ప్రధానమంత్రి అభ్యర్థిగా ఎన్నుకున్నప్పుడు లెక్స్ ఫ్రిడ్ మన్తో ప్రధాని మోదీ తన సంభాషణను ప్రారంభించారు. విదేశాంగ విధానంపై నా అనుభవం గురించి ప్రజలు తెలుసుకోవాలను కుంటున్నారని విమర్శల మధ్య మోదీ అన్నారు.

### భారతదేశం మరియు ప్రపంచ శాంతి

"నన్ను ప్రతి ఇంటర్వ్యూలో ఈ ప్రశ్న అడిగాను. ఆ సమయంలో నేను చాలా బాగా ఆలోచించి సమాధానం ఇచ్చాను. నేను ఇలా అన్నాను, "నేను నా మొత్తం విదేశాంగ విధానాన్ని ఇంటర్వ్యూ లో చెప్పను, అది అవసరం లేదు." భారతదేశం తనను తాను చిన్నచూపు చూడనివ్వదు లేదా ఎవరినీ ఎప్పటికీ చూడదు, ఇది 2013లో నా విశ్వాసం, ఇది ఇప్పటికీ నా విదేశాంగ విధానంలో ఉంది, "అని మోదీ లెక్స్ ఫ్రిడ్ మాన్ పోడ్ కాస్ట్లో అన్నారు. "ప్రజాస్వామ్యాన్ని విశ్వసించే ఎవరైనా నేను మీతో పంచుకోబోయేది వినాలి. 980 మిలియన్ల మంది ఓటర్లు (2024 సార్వత్రిక ఎన్నికలలో) నమోదయ్యారు. ఆ ఓటర్లలో ప్రతి ఒక్కరికి రిజిస్టర్డ్మ ఔడి రియు అవసరమైన అన్ని వివరాలు విస్తృతమైన డేటా బేస్ లో ఉన్నాయి. ఈ సంఖ్య ఉత్తర అమెరికా మొత్తం జనాభాకు రెండింతలు. ఇది మొత్తం యూరోపియన్ యూనియన్ జనాభాను మించిపోయింది" అని ప్రధాని మోదీ అన్నారు.ఎన్నికలలో పాల్గొనడానికి ప్రజల అంకితభావాన్ని హైలైట్ చేస్తూ, మారుమూల గ్రామాలకు కూడా పోలింగ్ స్టేషన్లు ఉన్నాయని, అక్కడ పోలింగ్ స్టేషన్లను ఏర్పాటు చేయడానికి హెలికాప్టర్ల ను ఉపయోగించారని ప్రధాని మోదీ అన్నారు. గుజరాత్లోని గిర్ ఫారెస్ట్ లో కేవలం ఒక ఓటరు కోసం ఎన్నికల అధికారులు పోలింగ్ బూత్ ను ఏర్పాటు చేశారని ఆయన అన్నారు.

### కుటుంబాన్ని కవర్ చేయడానికి ఒకే ప్రీమియం

నాకు దేశమే ఎప్పుడూ ముందుంటుందని మోదీ అన్నారు. "అయితే, ఒకరిని కించపరచడం లేదా ఇతరుల గురించి చెడుగా మాట్లాడటం నా సాంస్కృతిక విలువలు లేదా నా సంప్రదాయాలలో భాగం కాదు. పైగా, మన సంస్కృతి మానవజాతి సంక్షేమాన్ని సమర్థిస్తుంది మరియు వాదిస్తుంది" అని మోడీ అన్నారు. ప్రపంచ శాంతి, సౌభ్రాతృత్వ ఆలోచనలకు భారతదేశం ఎప్పుడూ అండగా ఉంటుందని మోదీ అన్నారు. "శతాబ్దాలుగా, మేము ప్రపంచాన్ని ఒక పెద్ద కుటుంబంగా భావించాము. మన పూర్వీకులు మొత్తం ప్రపంచం మరియు విశ్వం యొక్క సంక్షేమాన్ని ఊహించారు, అందుకే మా సంభాషణల స్వభావాన్ని అలాగే నేను ప్రపంచ వేదికపై నేను అందించిన ఆలోచనలను గౌరవం మరియు సానుకూలత తో పాతుకుపోయిన ఆలోచనలను మీరు గమనించాలి," అని అతను చెప్పాడు.

### పాకిస్థాన్ ద్రోహంపై

2014లో భారత ప్రధానిగా ప్రమాణస్వీకారోత్సవానికి పాక్ ప్రధాని నవాజ్ షరీఫ్ ను ఆహ్వానించిన విషయాన్ని మోదీ గుర్తు చేసుకున్నారు. అయినప్పటికీ, శాంతిని పెంపొందించే ప్రతి ఉదాత్త ప్రయత్నాన్ని శత్రుత్వం మరియు ద్రోహంతో ఎదుర్కొన్నారు.


"వారిపై జ్ఞానం ప్రబలుతుందని మరియు వారు శాంతి మార్గాన్ని ఎంచుకుంటారని మేము హృదయ పూర్వకంగా ఆశిస్తున్నాము. పాకిస్తాన్ ప్రజలు కూడా శాంతి కోసం కోరుకుంటున్నారని నేను నమ్ముతున్నాను" అని పాకిస్తాన్ తో సంబంధాలపై మోడీ అన్నారు

### విమర్శ అనేది ప్రజాస్వామ్యానికి ఆత్మ

విమర్శలను స్వాగతిస్తున్నట్లు లెక్స్ ఫ్రిడ్ మన్ పోడ్ కాస్ట్లో ప్రధాని మోదీ అన్నారు. "విమర్శలే ప్రజాస్వామ్యానికి ఆత్మ అని నాకు గట్టి నమ్మకం ఉంది. యువకులందరికీ నేను ఈ క్రింది వాటిని చెప్పాలనుకుంటున్నాను. రాత్రి ఎంత చీకటిగా కనిపించినా, అది ఇంకా రాత్రి మాత్రమే, మరియు ఉదయం వస్తుంది," అని మోదీ 2002 గుజరాత్ అల్లర్లపై ఎక్కువగా విమర్శలపై ప్రశ్నలకు సమాధానమిచ్చారు.

### 2002 తర్వాత గుజరాత్ లో పెద్ద అల్లర్లు జరగలేదు

లెక్స్ ఫ్రిడ్ మాన్ యొక్క పోడ్ కాస్ట్లో నిఎం మోడీ మాట్లాడుతూ, ఇవి ఎప్పుడూ లేని అతిపెద్ద అల్లర్లు అనే భావన వాస్తవానికి 'తప్పుడు సమాచారం' అని, గుజరాత్ లో ఇంతకు ముందు జరిగిన పెద్ద అల్లర్లను జాబితా చేస్తూ, 1969లో దాదాపు ఆరు నెలల పాటు కొనసాగింది.అయితే 2002లో జరిగిన ఒక విషాద ఘటన కొందరిని హింస వైపు నడిపించింది. అయినా న్యాయవ్యవస్థ ఈ విషయాన్ని క్షుణ్ణంగా విచారించింది. ఆ సమయంలో మన రాజకీయ ప్రత్యర్థులు అధికారంలో ఉన్నారు, సహజంగానే మాపై వచ్చిన ఆరోపణలన్నీ అంటిపెట్టుకుని ఉండాలని వారు కోరుకున్నారు నుండి కోర్టులు" అని లెక్స్ ఫ్రిడ్ మాన్ పోడ్ కాస్ట్లో మోడీ అన్నారు. అయితే అత్యంత ముఖ్యమైన విషయం ఏమిటంటే, గత 22 ఏళ్లలో గుజరాత్ శాంతియుతంగా ఉందని మోడీ అన్నారు.అయితే 2002 తర్వాత 22 ఏళ్లలో గుజరాత్ లో ఒక్క పెద్ద అల్లర్లు కూడా జరగలేదు. గుజరాత్ పూర్తిగా ప్రశాంతంగా ఉంది. ఓటు బ్యాంకు రాజకీయాలకు దూరంగా ఉ ండటమే మా విధానం. బుజ్జగింపు రాజకీయాలకు దూరంగా ఆకాంక్ష రాజకీయాలకు మారాం. దీని కారణంగా, సహకారం అందించాలనుకునే ఎవరైనా మాతో ఇష్టపూర్వకంగా చేరతారు. గుజరాత్ ను బాగా అభివృద్ధి చెందిన రాష్ట్రంగా మార్చేందుకు మేము నిరంతరం కృషి చేస్తున్నాం. అలాగే నేడు అభివృద్ధి చెందిన భారతదేశాన్ని నిర్మించేందుకు గుజరాత్ చురుగ్గా సహకరిస్తోంది" అని మోదీ అన్నారు. ప్రజల సంక్షేమానికి కేంద్ర ప్రభుత్వ నిబద్ధత గురించి ప్రధాన మంత్రి ప్రస్తావిస్తూ, సంక్షేమ పథకాలు "ఉద్దేశించిన లబ్దిదారులకు" చేరవవని, ఇక్కడ కులం, విశ్వాసం లేదా భావజాలం ఆధారంగా ఎలాంటి వివక్ష ఉండదని అన్నారు. నమ్మకమే తన పాలనా నమూనాకు మూలస్తంభం అని ఆయన అన్నారు.



### రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ పై

భారతీయ జనతా పార్టీ (బిజెపి) యొక్క సైద్ధాంతిక గురువు అయిన రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) గత 100 సంవత్సరాలుగా క్రమశిక్షణ మరియు సాధకుడి భక్తితో తనను తాను అంకితం చేసుకున్నారని లెక్స్ ఫ్రిడ్ మన్ పాడ్ కాస్ట్లో మోడీ అన్నారు."ఇలాంటి పవిత్రమైన సంస్థ నుండి జీవిత విలువలను పొందడం నా అదృష్టంగా భావిస్తున్నాను. ఆర్ఎస్ఎస్ ద్వారా నేను సద్వినియోగం చేసుకున్నాను. ఆ తర్వాత సాధువుల మధ్య కొంత సమయం గడపడం నా అదృష్టం. నాకు క్రమ శిక్షణ మరియు ఉద్దేశ్యపు జీవితం లభించింది. మరియు సాధువుల మార్గదర్శకత్వం ద్వారా నేను నా ప్రతి అడుగును ఆధ్యాత్మికంగా బోధించాను రామకృష్ణ మిషన్, స్వామి వివేకానంద, ఆర్ఎస్ ఎస్ సేవా తత్వశాస్త్రం నన్ను తీర్చిదిద్దడంలో కీలకపాత్ర పోషించాయి" అని మోదీ అన్నారు.

### భారతదేశపు ఫుట్ బాల్ వేదికపై

మోడీ భారతదేశంలో క్రికెట్ మరియు ఫుట్ బాల్ గురించి మాట్లాడాడు మరియు క్రీడలపై వ్యాఖ్యానించడానికి తాను నిపుణుడిని కాదని అంగీకరిస్తూనే భారతదేశం ఎలా ఉందో కూడా ప్రస్తావించారు. "కానీ కొన్నిసార్లు ఫలితాలు తమకు తాముగా మాట్లాడుకుంటాయి. కొద్ది రోజుల క్రితం, భారతదేశం మరియు పాకిస్తాన్ మ్యాచ్ ఆడాయి (ఇది భారతదేశం గెలిచింది) ఫలితం వెల్లడిస్తుంది, ఏది మెరుగైన జట్టు. ఆ విధంగా మాకు తెలుసు," అని అతను చెప్పాడు.తనకు ఇష్టమైన ఫుట్ బాల్ ప్లేయర్ గురించి అడిగినప్పుడు, ఎక్కువ మంది గిరిజన సంఘం నివసించే మధ్యప్రదేశ్ లోని షాదోల్ జిల్లా గురించి మోదీ ప్రస్తావించారు. "నేను అక్కడికి చేరుకున్నప్పుడు, నేను మనోహరమైన విషయం గమనించాను. దాదాపు 80 నుండి 100 మంది యువకులు, పిల్లలు మరియు కొంతమంది పెద్ద యువకులు అందరూ కలిసి స్పోర్ట్స్ యూనిఫాం ధరించారు. సహజంగానే, నేను వారి వద్దకు వెళ్లాను. కాబట్టి నేను వారిని అడిగాను, "మీరంతా ఎక్కడ నుండి వచ్చారు?" మరియు వారు, "మేము మినీ బ్రెజిల్ నుండి వచ్చాము" అని బదులిచ్చారు. నేను ఆశ్చర్యపోయాను మరియు "మినీ బ్రెజిల్ అంటే మీ ఉద్దేశ్యం ఏమిటి?" వాళ్ళు, "దీనినే మా ఊరు అంటారు." ఆసక్తిగా, నేను అడిగాను, "వారు దీనిని మినీ బ్రెజిల్ అని ఎందుకు పిలుస్తారు?" వారు వివరించారు, "మా గ్రామంలో నాలుగు తరాలుగా ఫుట్ బాల్ ఆడుతున్నారు. దాదాపు 80 మంది జాతీయ స్థాయి క్రీడాకారులు ఇక్కడి నుంచి వచ్చారు. మా గ్రామం మొత్తం ఫుట్బాల్కు అంకితం చేయబడింది. మేము మా వార్షిక ఫుట్బాల్ మ్యాచ్ను నిర్వహించినప్పుడు, దాదాపు 20,000 నుండి 25,000 మంది ప్రేక్షకులు సమీప గ్రామాల నుండి చూడటానికి వస్తారని కూడా వారు నాకు చెప్పారు" అని లెక్స్ ఫ్రిడ్ మాన్ పోడ్ కాస్ట్లో మోదీ అన్నారు.

### పవర్ గేమ్స్ ఆడకూడదు

అధికారం విషయానికొస్తే, ఇది నేను ఎప్పుడూ బాధపడని విషయం అని లెక్స్ ఫ్రిడ్ మాన్ పోడ్ కాస్ట్లో మోదీ అన్నారు. "నేను రాజకీయాల్లోకి వచ్చాను అధికారం కోసం కాదు, సేవ చేయడం కోసం. అధికారం కోసం కాకుండా, పని చేయడం మరియు చేయడం కోసం నేను కట్టుబడి ఉ ంటాను. నేను శక్తి కంటే ఉత్పాదకతపై ఎక్కువ దృష్టి పెడతాను. నేను ఎల్లప్పుడూ ప్రజలకు సేవ చేయడానికి అంకితం చేస్తున్నాను. నేను ఎల్లప్పుడూ వారి జీవితాల్లో సానుకూల మార్పు తీసుకురావడానికి అంకితం చేస్తున్నాను," అని మోదీ అన్నారు.

### రష్యా-ఉక్రెయిన్ యుద్ధంపై

రష్యా మరియు ఉక్రెయిన్ లతో తనకు సన్నిహిత సంబంధాలు ఉన్నాయని లెక్స్ ఫ్రిడ్ మాన్ పోడ్ కాస్ట్లో ప్రధాని మోదీ అన్నారు. రష్యా అధ్యక్షుడు (వ్లాదిమిర్) పుతిన్ తో కూర్చొని, ఇది యుద్ధానికి సమయం కాదని చెప్పగలను, నేను కూడా (ఉక్రెయిన్) అధ్యక్షుడు (వోలోడిమిర్) జెలెన్స్కీ తో స్నేహపూర్వకంగా చెప్పగలను, ప్రపంచంలో మీతో ఎంత మంది నిలబడినా, యుద్ధభూమిలో ఎప్పటికీ స్పష్టత ఉండదు.

### అధ్యక్షుడు ట్రంప్ పై

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ను తన మొదటి పదవీ కాలంలో (2017-21) మరియు ఇప్పుడు రెండవసారి తాను గమనించానని ప్రధాని మోదీ అన్నారు. "ఈసారి, అతను మునుపటి కంటే చాలా ఎక్కువగా సిద్ధమైనట్లు కనిపిస్తున్నాడు. అతను తన మనస్సులో స్పష్టమైన రోడ్ మ్యాప్ ను కలిగి ఉన్నాడు, చక్కగా నిర్వచించబడిన దశలతో, ప్రతి ఒక్కటి అతనిని తన లక్ష్యాల వైపు నడిపించేలా రూపొందించబడింది" అని లెక్స్ ఫ్రిడ్ మాన్ పోడ్ క్యాస్ట్ లో మోడీ అన్నారు. . తన దేశం పట్ల అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ యొక్క అచంచలమైన అంకితభావాన్ని ప్రశంసించారు, ముఖ్యంగా గత సంవత్సరం జరిగిన హత్యాయత్నాల నేపథ్యంలో. అతను ట్రంప్ యొక్క "అమెరికా ఫస్ట్" భావజాలం మరియు అతని స్వంత "ఇండియా ఫస్ట్" విధానం మధ్య సమాంతరాలను చూపించాడు, వారి దేశాల ప్రయోజనాలకు ప్రాధాన్యత ఇవ్వడంలో వారి భాగస్వామ్య నిబద్ధతను హైలైట్ చేశాడు. ఈ సమన్వయం ఇద్దరు నేతల మధ్య బలమైన అనుబంధాన్ని పెంపొందించిందనటంలో సందేహం లేదు .

– సత్య ఎంవిఎస్
హైదరాబాద్

### ప్రారంభ జీవితం మరియు పేదరికం

లెక్స్ ఫ్రిడ్ మ్యాన్ పోడ్కా స్టో ప్రధాని మోదీ మాట్లాడుతూ తన ప్రారంభ జీవితం అత్యంత పేదరికంలో గడిచిందని అన్నారు. "కానీ మేము నిజంగా పేదరికం యొక్క భారాన్ని ఎప్పుడూ అనుభవించలేదు. మీరు చూడండి, చక్కటి బూట్లు ధరించే అలవాటు ఉన్నవారు తమ వద్ద లేనప్పుడు వారు లేరని భావిస్తారు, కానీ మన కోసం, మేము మా జీవితంలో బూట్లు ధరించలేదు. కాబట్టి బూట్లు ధరించడం పెద్ద విషయం అని మనకు ఎలా తెలుసు? మేము పోల్చుకునే స్థితిలో లేము. మేము అలా జీవించాము, "అని అతను చెప్పాడు.



సూర్య
విజయవాడ
సోమవారం
24 మార్చి 2025



suryachitramagazine@gmail.com

సూర్య సినిమా

# ఎన్టీఆర్- నీల్ యుద్ధానికి సిద్ధం



టాలీవుడ్‌లో సాలిడ్ మాస్ కాంబినేషన్స్ సంఖ్య రోజురోజుకు మరింత పె కేజీఎఫ్ ఫ్రాంఛైజీ, సలార్ వంటి సినిమాలతో ప్రశాంత్ నీల్ కి ఉన్న ఇమేజ్, మాస్ స్క్రీన్ ప్లే'కి పేరు తెచ్చింది. అలాంటి డైరెక్టర్‌తో ఎన్టీఆర్ కలయిక అంటే యుద్ధం ఎలా ఉంటుందో చెప్పవచ్చు. ఇప్పుడే కాదు, ఈ కాంబినేషన్ గురించి వచ్చిన మొదటి వార్త నుంచే అభిమానుల్లో ఊహించలేని ఎగ్జైట్మెంట్ ఉంది. అంజలి సూపర్ స్టైలిష్ గ్లామర్ లుక్ తాజాగా దర్శకుడు ప్రశాంత్ నీల్ భార్య లికితా రెడ్డి ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేసిన ఓ ఫోటో మరోసారి ఈ సినిమాపై హైప్‌ను పెంచింది. ఎన్టీఆర్, ప్రశాంత్ నీల్ ఇద్దరూ ఒక నైట్ డిస్కషన్‌లో మునిగి మాట్లాడుతున్న ఫోటో ఒకటి.. సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఇది చూస్తుంటే.. ప్రాజెక్టుపై వారు ఎంతగా ప్యాషన్‌తో పని చేస్తున్నారు అన్నది అర్థమవుతోంది. ప్రస్తుతం ఎన్టీఆర్ వార్ 2 షూటింగ్‌తో బిజీగా ఉన్నా, ఈ సినిమాలో కలిసే సమయంలో ప్రాజెక్ట్ స్పీడ్ మీద దూసుకెళ్లే అవకాశం ఉంది. ఇక తాజా సమాచారం ప్రకారం, ఈ సినిమా షూటింగ్ ఇప్పటికే హైదరాబాద్‌లో ప్రారంభమైయ్యింది. ప్రాథమికంగా జూనియర్ ఆర్టిస్టులపై కొన్ని సీన్లు తీశారట. వచ్చే ఏప్రిల్ రెండవ వారంలో ఎన్టీఆర్ కూడా ఈ షూట్‌లో జాయిన్ కాబోతున్నారని టాక్. ఈ లోగా మరో షెడ్యూల్ ప్లాన్ పూర్తవుతుండట. ఎన్టీఆర్ సెట్స్‌లోకి అడుగు పెట్టిన తరువాత ఇక వెనక్కు తిరిగి చూసే పనిలేదు. ఇది బిగ్ స్కేల్ పాన్ ఇండియా మూవీ కావడంతో మల్టీ లాంగ్వేజ్ టార్గెట్‌తో షెడ్యూల్స్ ప్లాన్ చేస్తున్నట్టు సమాచారం. హీరోయిన్ విషయానికి వస్తే, కన్నడ బ్యూటీ రుక్మిణిని కథానాయికగా తీసుకునే ఆలోచనలో ఉన్నారని టాలీవుడ్ వర్గాలు చెబుతున్నాయి. ఆమె నటనకు మంచి గుర్తింపు రావడంతో పాటు, న్యాచురల్ స్క్రీన్ ప్రెజెన్స్ కూడా ఈ సినిమాకి అదనంగా ఉపయోగపడే అంశమవుతుంది. ఒకవేళ ఈ కాంబినేషన్ కన్ఫర్మ్ అయితే, ఎన్టీఆర్ కెరీర్‌లో ఇది మరో కొత్త జోడీ అవుతుంది. మైత్రీ మూవీ మేకర్స్, ఎన్టీఆర్ ఆర్ట్స్ కలిసి నిర్మిస్తున్న ఈ సినిమాకు భారీ స్థాయిలో బడ్జెట్ ఖర్చవుతుందని టాక్ వినిపిస్తోంది. ఇప్పటికే సినిమా రిలీజ్ డేట్‌ను జనవరి 9న లాక్ చేశారు. సంక్రాంతి పండుగ సీజన్ టార్గెట్ చేయడం వల్ల బాక్సాఫీస్ వద్ద భారీ ఓపెనింగ్స్ రావడం ఖాయం.

# సంబరాల యేటిగట్టు శ్రీకాంత్ ఫస్ట్ లుక్

మెగా సుప్రీం హీరో సాయి దుర్గ తేజ్ మోస్ట్ ఎవైటెడ్ పాన్ ఇండియా ప్రాజెక్ట్ సంబరాల యేటిగట్టుతో తన కెరీర్‌ను న్యూ హిట్స్ కి తీసుకెళ్లడానికి సిద్ధంగా ఉన్నారు. నూతన దర్శకుడు రోహిత్ కెపి దర్శకత్వం వహించిన ఈ యాక్షన్-ప్యాక్డ్ థ్రిల్లర్ లో సాయి దుర్గ తేజ్ నెవెర్ బిఫోర్ అవతార్‌లో కనిపించనున్నారు.



బ్లాక్‌బస్టర్ హనుమాన్‌తో భారీ విజయం సాధించిన తర్వాత ప్రైమ్‌షో ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై కె. నిరంజన్ రెడ్డి, చైతన్య రెడ్డి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ చిత్రంలో వెర్సటైల్ యాక్టర్ శ్రీకాంత్ ఇంపార్టెంట్ రోల్ పోషిస్తున్నారు. ఈ రోజు శ్రీకాంత్ బర్త్ డే. ఈ సందర్భంగా విషెష్ అందిస్తూ మేకర్స్ శ్రీకాంత్‌ని బ్రిటిషు పాత్రలో పరిచయం చేస్తూ ఫస్ట్ లుక్ రిలీజ్ చేశారు. రగ్గడ్ హెయిర్, గడ్డంతో బ్లాక్ కోట్ ధరించి ఫెరోషియస్‌గా కనిపించిన శ్రీకాంత్ లుక్ అదిరిపోయింది. ప్రస్తుతం ఈ పోస్టర్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఇప్పటికే విడుదలైన కార్నేజ్ టీజర్ ట్రెమండస్ రెస్పాన్స్ తో సంబరాల యేటిగట్టు చుట్టూ ఉన్న బజ్ నెక్స్ట్ లెవల్ కి తీసుకెళ్ళింది. సంబరాల యేటిగట్టు షూటింగ్ శరవేగంగా సాగుతోంది. భారీ బడ్జెట్‌తో సంబరాల యేటిగట్టు సాయి దుర్గ తేజ్‌కు ప్రతిష్టాత్మకమైన ప్రాజెక్ట్‌గా నిలుస్తోంది.

# మార్చి 19, 2026న యష్ టాక్సిక్

రాకింగ్ స్టార్ యష్ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'టాక్సిక్: ఎ ఫెయిరీ టేల్ ఫర్ గ్రోన్-అప్స్' మీద ఉన్న అంచనాలు అందరికీ తెలిసిందే. ఈ మూవీని వచ్చే ఏడాది మార్చి 19న విడుదల చేయబోతోన్నట్టుగా ప్రకటించారు. ఉగాది, గుడి పడ్వాతో మార్చి 19న కొత్త సంవత్సరాన్ని ప్రారంభించడంతో పాటు, మార్చి 20/21న ఈద్ వేడుకలతో టాక్సిక్ భారతదేశం అంతటా సందడి చేయనుంది. కన్నడ, ఇంగ్లీష్ భాషల్లో టాక్సిక్ మూవీని తెరకెక్కిస్తున్న సంగతి తెలిసిందే.




అంతర్జాతీయ ప్రాజెక్ట్‌గా టాక్సిక్ ప్రపంచ వ్యాప్తంగా రిలీజ్ కాబోతోంది. భారతీయ ప్రాజెక్ట్‌గా టాక్సిక్ ఇంటర్నేషనల్ సినిమాటిక్ అనుభవాన్ని అందించనుంది. ఈ చిత్రం భారతీయ, అంతర్జాతీయ సినిమా రంగం నుంచి ఎంతో అనుభవం, ప్రతిభ ఉన్న వారినందరినీ ఒకే చోటకు చేర్చనుంది. ఈ చిత్రాన్ని హిందీ, తెలుగు, తమిళం, మలయాళంతో పాటు ఇతర భాషల్లోకీ డబ్ చేయనున్నారు. టాక్సిక్ విడుదల తేదీ ప్రకటన సందర్భంగా రాకింగ్ స్టార్ యష్ 'టాక్సిక్: ఎ ఫెయిరీ టేల్ ఫర్ గ్రోన్-అప్స్' నుంచి అద్భుతమైన పోస్టర్‌ను రిలీజ్ చేశారు. పోస్టర్‌లో కనిపించే మంటలు, చుట్టూ ఉన్న పొగ, హీరోని చూపించిన తీరు, ఆ గన్‌ను పట్టుకున్న విధానం, హీరో పెట్టుకున్న టోపీ ఇలా అన్నీ కూడా ఎంతో స్టైలిష్‌గా ఉన్నాయి. యష్ పుట్టిన రోజు సందర్భంగా రిలీజ్ చేసిన గ్లింప్స్ నేషనల్, ఇంటర్నేషనల్ వైడ్‌గా ఎంత వైరల్ అయిందో అందరికీ తెలిసిందే. ఈ ప్రతిష్టాత్మక వెంచర్‌కు అంతర్జాతీయంగా ప్రశంసలు పొందిన మేకర్ గీతు మోహన్‌దాస్ దర్శకత్వం వహిస్తున్నారు.




# ఉగాది స్పెషల్ ప్లాన్స్

ఒకప్పుడు ఉగాది అంటే కొత్త సినిమాల ప్రారంభోత్సవాలతో ఇండస్ట్రీ కళకళలాడేది. ఒక్క రోజులోనే 30-40 సినిమాలైనా లాంచ్ అయ్యేవి. స్టార్ హీరోల చిత్రాలతో పాటు అన్ని రకాల చిత్రాలు లాంచింగ్ లు అయ్యేవి. ముఖ్యంగా చిన్న సినిమాలు ఎక్కువగా ఓపెనింగ్ లు జరిగేవి. అయితే ఇప్పుడా పరిస్థితి లేదు. చిన్న సినిమాలు పెద్దగా నిర్మాణం జరగలేదు. నిర్మాణ వ్యయం పెరిగిపోవడంతో సినిమా నిర్మించడానికి కొత్త నిర్మాతలు ఎవరూ ముందుకు రావడం లేదు. ఉన్న పాతవాళ్లే అలాగే కొనసాగుతున్నారు. కరోనా తర్వాత పరిస్థితి మరింత జఠిలంగానూ మారింది. ఇప్పుడిప్పుడే ఆ పరిస్థితుల నుంచి బయట పడు తున్నారు. ఈ నేపథ్యంలో ఈ ఉగాదికి సినిమా ఓపెనింగ్ లు కనీస స్థాయిలోనైనా ఉంటాయని ఇండస్ట్రీ భావిస్తుంది. అలాగే ఇదే రోజు చాలా సినిమాలకు సంబంధించి నిర్మాణ సంస్థలకు అధికారికంగా అప్ డేట్ ను అందిస్తుంటాయి. మంచి గడియలు చూసుకుని విషయాన్ని మీడియాకి లీక్ చేస్తుంటారు. ఈ నేపథ్యంలో కొన్ని క్రేజీ కాంబినేషన్స్ కు సంబంధించి విషయాలు తెలిసే అవకాశం ఉంది. ప్రభాస్ హీరోగా %-%రాజాసాబ్%-, -%పౌజీ%-% తెరకకెక్కుతున్నాయి. రెండు ఆన్ సెట్స్ లో ఉన్నాయి. అలాగే %-% స్పిరిట్%-% కి సంబంధించి సందీప్ రెడ్డి వంగా రెడీగా ఉన్నాడు. కాబట్టి ఈ మూడు సినిమాలపై ఆయా నిర్మాణ సంస్థల నుంచి ఏదైనా క్రేజీ అప్ డేట్ రావొచ్చు. అలాగే పవన్ కళ్యాణ్ హీరోగా నటిస్తోన్న %-%హరిహర వీరమల్లు%-, -%ఓజీ%-% సినిమాల రిలీజ్ విషయంలోనూ క్లారిటీ రావొచ్చు. వీరమల్లు ఇప్పటికే మే 9న రిలీజ్ గా ప్రకటించారు. %-% ఓజీ%-% కూడా రిలీజ్ తేదీ రివీల్ చేసే అవకాశం ఉంది. అలాగే అక్కినేని ఫ్యామిలీకి సంబంధించిన సినిమాలపై కూడా అప్ డేట్ ఇచ్చే ఛాన్స్ ఉంది. నాగచైతన్య హీరోగా కార్తీక్ దండు ఓ సినిమా చేస్తున్నాడు. అలాగే అఖిల్ లెనిన్ ప్రాజెక్ట్ ....నాగార్జున నటించబోయే సినిమా విషయాలు వెల్లడించే ఛాన్స్ ఉంది. అలాగే చిరంజీవి నటిస్తోన్న విశ్వంభర రిలీజ్ ఎప్పుడు? అన్నది క్లారిటీ లేదు. దీనిపైనా క్లారిటీ వస్తుందని మెగా అభిమానులు కాన్ఫిడెంట్‌గా ఉన్నారు.

# మహేష్ ఒడిశా షెడ్యూల్‌కి ముగింపు



టాలీవుడ్ జక్కన్న రాజమౌళి ప్రస్తుతం మహేష్ బాబు29 సినిమాను రూపొందిస్తున్న విషయం తెల్సిందే. వీరిద్దరి కాంబోలో పుష్కర కాలం క్రితమే సినిమా రావాల్సి ఉంది. కానీ కొన్ని కారణాల వల్ల వాయిదాలు పడుతూ వచ్చింది. బాహుబలి, ఆర్‌ఆర్‌ఆర్ సినిమాలతో అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు దక్కించుకున్న రాజమౌళి ఇప్పుడు మహేష్ బాబుతో సినిమాను షురూ చేశాడు. మహేష్ బాబు - రాజమౌళి కాంబో మూవీ హాలీవుడ్ సినిమాల రేంజ్‌లో ఉండబోతుందని, మరోసారి ఆస్కార్ స్టేజ్ మీద ఇండియన్ సినిమాను నిలబెట్టబోతుంది అంటూ ఫ్యాన్స్‌తో పాటు అంతా ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఏడాదికి పైగా ప్రీ ప్రొడక్షన్ వర్క్ చేసిన రాజమౌళి ఇటీవలే రెగ్యులర్ షూటింగ్ ప్రారంభించాడు. గత నెలలో హైదరాబాద్‌లోని అల్యూమీనియం ఫ్యాక్టరీలో మొదటి షెడ్యూల్ చిత్రీకరణ జరిగింది. మహేష్ బాబుతో పాటు ప్రియాంక చోప్రా ఆ షెడ్యూల్‌లో పాల్గొంది. ఇటీవలే ఒడిశాలో రెండో షెడ్యూల్‌ను ప్రారంభించారు. తాజా షెడ్యూల్‌లో మహేష్ బాబుతో పాటు మలయాళ స్టార్ పృథ్వీరాజ్ సుకుమారన్ పాల్గొన్నారు. ఇంకా పలువురు నటీనటులు ఈ షెడ్యూల్‌లో పాల్గొన్నారు. ఈ షెడ్యూల్ సందర్భంగానే మహేష్ బాబు వీడియో ఒకటి లీక్ అయిన విషయం తెల్సిందే. మహేష్ బాబు లుక్ రివీల్ చేసిన ఆ లీక్డ్ వీడియోను సోషల్ మీడియాలో లేకుండా జక్కన్న టీం వెంటనే స్పందించింది. ఎన్నో జాగ్రత్తల మధ్య ఒడిశా షెడ్యూల్‌ను నిర్వహించారు. సినిమా గురించి ఒడిశా ఉప ముఖ్య మంత్రితో పాటు పలువురు మంత్రులు కూడా మీడియా ముందు వ్యాఖ్యలు చేసిన విషయం తెల్సిందే. ఒడిశా షెడ్యూల్‌ను రాజమౌళి ముగించాడు. షెడ్యూల్‌ను పూర్తి చేసుకుని హైదరాబాద్ తిరిగి రావడానికి ముందు అక్కడ ప్రభుత్వం నిర్వహించిన చెట్లు నాటే కార్యక్రమంలో రాజమౌళి అండ్ టీం పాల్గొన్నారు. మహేష్ బాబు, రాజమౌళి, కార్తికేయతో పాటు ఇతర యూనిట్ సభ్యులు సైతం ఆ కార్యక్రమంలో పాల్గొన్నారు. మొన్నటి వరకు షూటింగ్‌లో బిజీగా ఉన్న యూనిట్ సభ్యులు.. దాన్ని పూర్తి చేసుకుని చెట్టు నాటే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఒడిశా షెడ్యూల్‌ను భలేగా ముగించారు. చెట్లు నాటే కార్యక్రమంలో పాల్గొన్నమహేష్‌బాబు29 చిత్ర యూనిట్ సభ్యులపై స్థానికులతో పాటు నెట్టింట ప్రశంసలు కురుస్తున్నాయి. ప్రస్తుతం మహేష్‌బాబు29 చిత్ర యూనిట్ సభ్యులు చెట్లు నాటుతున్న ఫోటోలు, వీడియోలు వైరల్ అవుతున్నాయి. చెట్లు నాటే కార్యక్రమంలో పాల్గొన్నందుకు గాను మహేష్ బాబు, రాజమౌళి ఇతర యూనిట్ సభ్యులకు ఒడిశా ప్రభుత్వం కృతజ్ఞతలు తెలియజేసింది. ఒడిశా షెడ్యూల్‌ను పూర్తి చేసిన రాజమౌళి తదుపరి షెడ్యూల్ కోసం ఆఫ్రికా వెళ్లే అవకాశాలు ఉన్నాయనే వార్తలు వస్తున్నాయి.

# "సీఎం పెళ్లాం" ప్రమోషనల్ సాంగ్

ఇంద్రజ, అజయ్, జయసుధ, సుమన్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న సినిమా "సీఎం పెళ్లాం". ఈ చిత్రాన్ని ఆర్.కే సినిమాస్ బ్యానర్ పై బొల్లా రామకృష్ణ నిర్మిస్తున్నారు. దర్శకుడు గడ్డం రమణా రెడ్డి రూపొందిస్తున్నారు. త్వరలోనే ఈ సినిమా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది. ఈ నేపథ్యంలో "సీఎం పెళ్లాం" సినిమా ప్రమోషనల్ సాంగ్ లాంఛ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నిర్మాత బొల్లా రామకృష్ణ మాట్లాడుతూ - రాజకీయ నేపథ్యంతో సాగే మంచి సందేశాత్మక చిత్రమిది. దర్శకుడు గడ్డం రమణా రెడ్డి నాకు మిత్రులు. ఆయన ఇంట్రెస్టింగ్ స్టోరీ ఒకటి ఉంది అంటే విని ఇంప్రెస్ అయ్యాను. ప్రొడ్యూస్ చేసేందుకు ముందుకొచ్చాను. సీఎంగా అజయ్, ఆయన భార్య పాత్రలో ఇంద్రజ నటన ఆకట్టుకుంటుంది. మా మూవీ ప్రమోషనల్ సాంగ్ రిలీజ్ చేశ ఇంద్రజ, అజయ్ , జయసుధ , సుమన్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న సినిమా "సీఎం పెళ్లాం". ఈ చిత్రాన్ని ఆర్.కే సినిమాస్ బ్యానర్ పై బొల్లా రామకృష్ణ నిర్మిస్తున్నారు. దర్శకుడు గడ్డం రమణా రెడ్డి రూపొందిస్తున్నారు.




# "కింగ్ డమ్" సాంగ్ షూట్ కోసం శ్రీలంకకు విజయ్

హీరో విజయ్ దేవరకొండ తన కొత్త సినిమా "కింగ్ డమ్" సాంగ్ షూట్ కోసం శ్రీలంక వెళ్తున్నారు. ఈ సినిమాలోని ఓ లవ్ సాంగ్ ను ఈ షెడ్యూల్ లో చిత్రీకరించనున్నారు. వారం రోజుల పాటు ఈ షెడ్యూల్ జరుగనుంది. లవ్ సాంగ్స్ చేయడంలో మ్యూజిక్ డైరెక్టర్ అనిరుధ్ స్పెషాలిటీ అందరికీ తెలిసిందే. "కింగ్ డమ్" లవ్ సాంగ్స్ కు కూడా ఆయన బ్లాక్ బస్టర్ ట్యూన్స్ రెడీ చేశారు. శ్రీలంక వెళ్తున్న విజయ్ ఎయిర్ పోర్ట్ పిక్స్ వైరల్ అవుతున్నాయి. రౌడీ ట్రెండీ సమ్మర్ వేర్ లో స్టైల్ ఐకాన్ గా కనిపిస్తున్నారు విజయ్. రీసెంట్‌గా రిలీజ్ చేసిన "కింగ్ డమ్" టీజర్ హ్యూజ్ రెస్పాన్స్ తెచ్చుకుంటోంది. ఏఐతో వీడియోతో రిలీజ్ చేసిన టీజర్ ఒరిజినల్ సౌండ్ ట్రాక్కు కూడా భారీ స్పందన వచ్చింది. "కింగ్ డమ్" చిత్రాన్ని యంగ్ టాలెంటెడ్ డైరెక్టర్ గౌతమ్ తిన్ననూరి రూపొందిస్తున్నారు. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్ టైన్ మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ బ్యానర్స్ పై నాగవంశీ, సాయి సౌజన్య భారీ పాన్ ఇండియా చిత్రంగా నిర్మిస్తున్నారు. "కింగ్ డమ్" సినిమా మే 30న ఈ సినిమా వరల్డ్ వైడ్ గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది.





శామా సికిందర్

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044